
ఆంధ్రజ్యోతి
****
ANDHRAJYOTHY



నల్లగొండ
5
గురువారం 30 అక్టోబరు 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	590 (312.0450)	1,94,845	1,94,845 20 గేట్లు ఎత్తివేత
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.60 (4.09)	20,786.41	20,786.41
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	171.192 (40.0706)	42,330	57,477 8 గేట్లు ఎత్తివేత

చికెన్ ధరలు | లైవ్ : రూ.149 | డ్రెస్ : రూ.230 | స్కిన్‌లెస్ : రూ.260

● వరద నీటిలో కొమ్మెపల్లి గిరిజన గురుకులం



గురుకులం నుంచి పోలీసుల సహాయంతో విద్యార్థులను తరలిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్, ఏఎస్పీ మౌనిక, పోలీసులు

- సకాలంలో స్పందించిన కలెక్టర్, ఎస్పీ
- పాఠశాల నుంచి క్షేమంగా విద్యార్థుల తరలింపు
- ఆరాతీసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

దేవరకొండ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): దేవరకొండ మండలం కొమ్మేపల్లి ఎస్టీ గురుకుల పాఠశాల జల దిగ్బంధంలో చిక్కుకుంది. కొమ్మేపల్లి గురుకుల పాఠశాల లోతట్టు ప్రాంతం, పొలాల మధ్యన ఉండటంతో పాఠశాల ఆవరణలోకి భారీగా వర్షపు నీరు వచ్చి చేరింది. గురుకులంలో ఆ సమయంలో 540మంది విద్యార్థులు ఉండగా, భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్రపవార్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఏఎస్పీ మౌనిక, ఆర్డీవో రమణా రెడ్డి, పోలీస్, రెవెన్యూ అధికారులు వర్షంలో తడుస్తూనే పాఠశాల అక్కడికి చేరుకొని విద్యార్థులను వరద నీటి మధ్య నుంచే రోడ్డు దాటించారు. కాగా, విషయం తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈ ఘటనపై ఆరా తీశారు. ఆయనకు విషయాన్ని కలెక్టర్, ఎస్పీ వివరించగా, వారిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. వర్షాలు ఇలాగే ఉంటే ఈనెల 30న కూడా పాఠశాలలకు సెలవు ప్రకటించాలని కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు.

జనజీవనం అతలాకుతలం

మొంథా తుఫాన్ ప్రభావంతో జనజీవనం అతలాకుతలమైంది. పలు ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. డిండి మండలం కందుకూరులో వాగు పొంగి పొర్లుతుండటంతో దేవరకొండ నుంచి కందుకూరు మీదుగా రాకపోకలు నిలిచిపోయాయి. కొండమల్లేపల్లి మండలం గౌరీకుంట తండాలో, దేవరకొండ పట్టణంలో భారీ వర్షానికి ఇళ్లలోకి నీరు చేరాయి. నాంపల్లి, డిండి మండలాలల్లో వర్షాలకు ఆర్టీసీ బస్సులను అధికారులు నిలిపివేశారు.

ఉమ్మడి జిల్లాలో వర్షం ఇలా..

మండలం	వర్షపాతం (మి.మీ)
అడ్డగూడూరు	180.8
మోత్కూరు	179.8
ఆత్మకూరు(ఎం)	179.3
తుంగతుర్తి	146.5
ఆలేరు	142.5
నాగారం	137.5
శాలిగౌరారం	128.3
తిరుమలగిరి	121.8
అర్వపల్లి	109.0
గుండాల	104.3
మద్దిరాల	96.0
సూర్యాపేట	94.0
మోటకొండూరు	92.8
దేవరకొండ	78.8
యాదగిరిగుట్ట	70.3
నకిరేకల్	53.5
మర్రిగూడ	53.5

సాగర్, మూసీ జలాశయాల

గేట్లు ఎత్తివేత

- సాగర్ 20గేట్లు, మూసీ 8గేట్లు
- శ్రీశైలం-హైదరాబాద్ రహదారిపై నిలిచిన రాకపోకలు

మెయిన్‌లో..



వేములపల్లి మండలం శెట్టిపాలెం శివారులో నేలవాలిన వరి పంట

కొమ్మేపల్లిలో పరిస్థితిని సమీక్షిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ

తుఫాన్ దెబ్బకు రైతులు

ఆగమాగం

- కోత దశలో నేలవాలిన వరి
- రంగుమారుతున్న ధాన్యం గింజ
- 40శాతం మేర దిగుబడులు తగ్గే అవకాశం
- ముసురు, అధికవర్షంతో తడిచిముద్దవుతున్న పత్తి
- నల్లగా మారిన పింజ, మొలకలు వస్తున్న కాయలు
- అకాలవర్షంతో నిండామునిగిన పత్తి రైతులు
- ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని డిమాండ్



నల్లగొండ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): మొంథా తుఫాన్ రైతులను ఆగమాగం చేసింది. ఉమ్మడి జిల్లాలో పంటలు చేతికొచ్చే సమయంలో మూడురోజుల పాటు తుఫాన్ ప్రభావంతో వరుస వర్షాలు, గాలుల ప్రభావంతో వరి, పత్తి పంటలు నేలపాలయ్యాయి. వరి కోతకు వచ్చిన సమయంలో గాలివాన విజృంభించడంతో పైర్లు నేలవాలి, గింజలు రాలడమేగాక పంటలు నీటమునిగాయి. పత్తి పరిస్థితి మరింత దయనీయంగా మారింది. సీజన్ ఆరంభంలో వర్షాలు లేక ఎదుగుదలేకపోవడంతో, రైతులకు పెట్టుబడులు పెరిగాయి. ఆ తరువాత వర్షాలు కురిసినా, ఆశించిన స్థాయిలో పైరు ఎదుగుదల లేక దిగుబడులు తగ్గాయి. తాజాగా, పండిన కొద్ది పత్తి తీత దశలో తుఫాన్ నిండాముంచింది. పత్తి పూర్తిగా తడిచి ముద్దవడంతో భారీగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది.

నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో కీలకమైన వరి, పత్తి పంటలకు వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారం అంచనావేసి ఆదుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో సాగైన సుమారు 10.50లక్షల ఎకరాల్లో వరికి మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టం వాటిల్లింది. ప్రధానంగా బోరుబావుల కింద వరి సాగుచేసిన రైతులు కొంతమేర ధాన్యాన్ని విక్రయించినప్పటికీ, ఇప్పుడిప్పుడే కోతకు వస్తున్న నాగార్జునసాగర్ ఆయకట్టుతో పాటు, మూసీ ఆయకట్టు, నాన్ ఆయకట్టు ప్రాంతాల్లోని వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. గాలితో కూడిన వాన కావడంతో వరిపైర్లు ఎక్కడిక్కడ నేలవాలి కంకులు నీళ్లలోమునిగి నానాయి. దీంతో సగం మేర దిగుబడి కోల్పోతున్నామని, మిగిలిన పంట కోతకు సైతం రెట్టింపు వ్యయం అవుతుందని రైతులు వాపోతున్నారు. 40 బస్తాల దిగుబడి వచ్చే చోట ఎకరాకు 30బస్తాలకు మించి దిగుబడి రాదని, పైగా వరి వరికోత యంత్రాలకు రెట్టింపు ఖర్చవుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక గింజలు కూడా రంగుమారడం వంటి కారణాలతో మద్దతు ధర దక్కదని, ఈ పరిస్థితుల్లో సగానికి పైగా నష్టపోవాల్సి వస్తుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

అగమ్యగోచరంగా పత్తి రైతుల పరిస్థితి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పత్తి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో సుమారు 6.05లక్షల ఎకరాల్లో పత్తి సాగవగా, సీజన్ ఆరంభం నుంచే పత్తి రైతులను ఈసారి కష్టాలు వెంటాడుతూ వచ్చాయి. సీజన్

మిగతా 8వ పేజీలో...

ఏడెకరాల వరి పైరు నేలవాలింది



నేను ఏడెకరాల్లో వరి సాగుచేశా. పైరు గింజపోసుకొని కోతకు వచ్చింది. ఇప్పటికే రూ.3.15లక్షల పెట్టుబడి పెట్టా. ఎకరాకు 40బస్తాల వరకు దిగుబడి వస్తుందని, కష్టాలు తీరుతాయని అనుకున్న సందర్భంలో వర్షం నిండా ముంచింది. ఏడెకరాల పైరంతా గాలివానకు నీటమునిగింది. ఇప్పుడు ఎకరాకు 10 నుంచి 12 బస్తాలకు మించి దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. పెట్టుబడులకు వడ్డీలు కూడా వచ్చే వెళ్లేలా లేవు. ఏంచేయాలో దిక్కుతోచడం లేదు. - గుడుగుంట్ల రాజు, వేములపల్లి

పత్తి చేతికొచ్చే పరిస్థితి లేదు



నేను రెండెకరాల్లో పత్తి సాగుచేశా. గత ఏడాది 12 క్వింటాళ్ల చొప్పున దిగుబడి వస్తే, ఈసారి 4క్వింటాళ్లకు మించి వచ్చే పరిస్థితి లేదు. పైగా వర్షాలతో పంటకు తీవ్రనష్టం వాటిల్లింది. తుపాన్ తీవ్రంగా నష్టపరిచింది. పత్తి తీత సమయానికి పూర్తిగా తడిచింది. చెట్టుమీదనే పత్తి రంగుమారే పరిస్థితి ఏర్పడింది. ధర కూడా పూర్తిగా పడిపోయింది. మేం తీవ్రంగా నష్టపోయాం. ప్రభుత్వమే ఆదుకోవాలి. - బొడ్డుశంకరయ్య, చొల్లేడు, మునుగోడు మండలం

● రైల్వే ప్రయాణికుల ఇక్కట్లు



మిర్యాలగూడ టౌన్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేసిన మొంథా తుఫాన్ రైల్వే ప్రయాణికులపై ప్రభావం చూపుతోంది. భారీ వర్షాలు, వరదల కారణంగా పలు రైళ్లు రద్దు కావడం, దారి మళ్లించడంతో ఆయా రూట్లలో వెళ్లాల్సిన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఇరు రాష్ట్రాల మీదుగా వెళ్లాల్సిన ప్రయాణికులు ముందస్తుగా టికెట్ల రిజర్వేషన్ చేయించుకున్నారు. అయితే మంగళ, బుధ, గురువారాల్లో ఆయా రూట్లలో ప్రయాణించే పలు రైళ్లను రైల్వేశాఖ రద్దు చేసింది. జిల్లా మీదుగా వెళ్లే ఫలక్‌నుమా (ట్రైన్ నెంబర్ 12703) ఎక్స్‌ప్రెస్ రైలును మరో మార్గం మీదుగా మళ్లించినట్టు అధికారులు తెలిపారు. అదేవిధంగా జన్మభూమి ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెంబర్ 12806), ఫలక్‌నుమా(ట్రైన్ నెంబర్ 12704), విశాఖ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెంబర్ 17016) రైళ్లను బుధవారానికి రద్దు చేశామని, పరిస్థితిని బట్టి ఆయా రైళ్లను పునరుద్ధరిస్తామని రైల్వేశాఖ ఉన్నతాధికారులు తెలిపారు.

నిశీధిలో విషాదాలు



అతివేగం, నిద్రమత్తు, అజాగ్రత్త.. ఉమ్మడి జిల్లాలోని జాతీయ రహదారులపై ప్రమాదాలకు కారణాలుగా నిలుస్తున్నాయి. నిత్యం 70వేల వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే హైదరాబాద్-విజయవాడ రహదారిపై అర్ధరాత్రి, తెల్లవారుజామున అత్యధికంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఓవర్ టేక్ చేసే సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యానికి ప్రాణాలు పోతున్నాయి. జాతీయ రహదారిపై చౌటుప్పల్, చిట్యాల, నార్కట్‌పల్లి, కేతేపల్లి, మునగాల పరిధిలో ఈ ఏడాది ఇప్పటి వరకు 195 ప్రమాదాలు జరగ్గా, 87 మంది మృతి చెందారు. 186 మంది క్షతగాత్రులయ్యారు. చౌటుప్పల్ మండలంలో అత్యధికంగా 119 ప్రమాదాలు జరిగాయి. జాతీయ రహదారిపై అతివేగం, నిర్లక్ష్యంతోపాటు రాత్రివేళల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అయితే హైవేపై పోలీస్ పెట్రోలింగ్ నామమాత్రంగా ఉంటోందనే విమర్శలు ఉన్నాయి.

6

పటేల్ జయంతి సందర్భంగా యూనిటీ మార్చ్

ఎంపీ, రాజ్యసభ సభ్యుడు కేసరిదేవ్‌సిన్హ జాల



యూనిటీ మార్చ్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్డీవో అశోక్‌రెడ్డి, అదనపు ఎస్పీ రమేష్, తదితరులు

నల్లగొండ (కలెక్టరేట్), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని ప్రజల్లో జాతీయ సమైక్యత, దేశభక్తిని పెంపొందించేందుకు యూనిటీ మార్చ్‌ను నిర్వహించనున్నట్లు ఎంపీ, రాజ్యసభ సభ్యుడు కేసరిదేవ్‌సిన్హ జాల తెలిపారు. యూనిటీ మార్చ్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జిగా నియమితులైన ఆయన, బుధవారం అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. కేంద్ర యువజన, క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో మైభారత్, ఎన్ఎస్ఎస్ సహకారంతో సర్దార్ 150 యూనిటీ మార్చ్‌ను నిర్వహించనున్నట్టు తెలిపారు. జాతీయ సమైక్యత, దేశభక్తిని పెంపొందించడం, ప్రత్యేకించి జాతిని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర కీలకమన్నారు. జాతి నిర్మాణంలో యువతను ప్రోత్సహించడం ద్వారా 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈనెల 31 నుంచి నవంబరు 25 వరకు విడతలవారీగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. యూనిటీ మార్చ్ నిర్వహణకు జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన అధికారులతో కోర్ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారులు, జిల్లా యువజన సర్వీస్ అధికారి, ఇతర అధికారులు, ప్రతినిధులతో కో-ఆర్డినేషన్ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమాలపై ప్రతీ వారం జాతీయ స్థాయి కోర్ కమిటీ సమీక్ష నిర్వహిస్తుందన్నారు. యూనిటీ మార్చ్‌లో భాగంగా జిల్లా స్థాయిలో మూడు రోజులు పాదయాత్ర ఉంటుందని, ప్రతీ పాదయాత్ర 8 నుంచి 10 కిలోమీటర్లు ఉండేలా చూడాలన్నారు. ఈ పాదయాత్రలో కనీసంగా 500 మంది యువత, విద్యార్థులు పాల్గొనేలా అధికారులు చొరవ చూపాలన్నారు. వల్లభాయ్ పటేల్ జీవిత విశేషాలను ప్రజలకు, యువతకు తెలియజేసేలా కార్యక్రమాలు నిర్వహించాలని, వైద్య శిబిరాలు, యోగా క్యాంపులు, ఎగ్జిబిషన్లు, వర్క్‌షాప్‌లు నిర్వహించాలన్నారు. కళాశాల, పాఠశాల విద్యార్థులకు డిబేట్, ఇతర పోటీలు నిర్వహించాలని, వీధి నాటకాలు, స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అందుకుగాను జిల్లా వారీగా రూట్ మ్యాప్‌ను రూపొందించాలన్నారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో నవంబరు 12, 13 తేదీల్లో పాదయాత్ర నిర్వహించాలని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం విలేకరులతో ఆర్డీవో వై.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ యూనిట్ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కలెక్టర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, డీపీఆర్వో వెంకటేశ్వర్లు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎండి.అక్బర్‌అలీ, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, మెప్మా పీడీ శ్రీనివాస్, డీఈవో భిక్షపతి, మైభారత్ ప్రతినిధి కృష్ణ, సామాజిక కార్యకర్త సురేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

సీజేపై దాడికి నిరసనగా 1న మహా ప్రదర్శన



నల్లగొండలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

● ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

నల్లగొండ టౌన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడికి నిరసనగా నవంబరు 1న హైదరాబాద్‌లో మహా ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగాన్ని గౌరవించని వారు, చట్టాలకు విలువ ఇవ్వని వారు దేశద్రోహులేనని అన్నారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్, దళితుడైన జస్టిస్ గవాయ్‌పై దాడి జరిగి మూడు వారాలైనా ఢిల్లీ పోలీసులు మౌనంగా ఉన్నారని, కేసు పెట్టలేదని, న్యాయవ్యవస్థ సుమోటోగా తీసుకోలేదని, మానవ హక్కుల కమిషన్ స్పందించలేదంటే దేశంలో దళితులకు ఇప్పటికీ రక్షణ లేదనే విషయం స్పష్టమవుతోందన్నారు. ధర్మం, విశ్వాసాల ముసుగులో రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా, చట్టాలకు విలువ ఇవ్వకుండా దాడులు చేస్తామంటే దేశభక్తులు ఎలా అవుతారని ప్రశ్నించారు. దళితుల ఆత్మగౌరావాన్ని కాపాడేందుకు, న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టేందుకు, రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు నవంబరు 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడా జరగని విధంగా హైదరాబాద్‌లో నిరసన ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ ర్యాలీకి కుల, మత, రాజకీయాలకతీతంగా ప్రతీ ఒక్కరు కదిలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్‌మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం, ఉద్యోగ సంఘం నాయకులు మల్లేపాక వెంకన్న, మేడి శంకర్, కొమిరే స్వామి, కూరపాటి కమలమ్మ, పోలే యాదయ్య, పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

(ఆంధ్రజ్యోతి, శాలిగౌరారం): మొంథా తుఫాన్ ప్రభావంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పంటలను నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. బుధవారం రాత్రి శాలిగౌరారంలో విలే కరులతో మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యానికి చేతికి వచ్చిన పంటలు నేలపాలవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట బోడ సునీల్, మాచర్ల ప్రతాప్, అంబేడ్కర్, బట్ట శ్రీనివాస్, బాకీ వెంకన్న ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా నేత పుణ్యవతి

డ్రగ్స్‌ను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం

● ఐద్వా కేంద్ర నేత పుణ్యవతి

నల్లగొండ రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఐద్వా కేంద్ర నేత పుణ్యవతి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ భవన్‌లో నిర్వహించిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సెమినార్‌లో ఆమె మాట్లాడారు. మాదక ద్రవ్యాల ప్రభావం మహిళలు, సమాజంపై ఆందోళనకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతీ గల్లీలో బెల్ట్ షాపులు పెరిగి మద్యం ఏరులై పారుతోందన్నారు. తాగునీరు దొరకడం కష్టమతుందేమోగానీ మద్యం మాత్రం సులువుగా లభిస్తోందన్నారు. కల్తీ మద్యంతో చాలా మంది ప్రాణాలు కొల్పోతున్నారని, డ్రగ్స్‌ను అరికట్టడంలో పోలీసులు, నిఘా సంస్థలు వైఫల్యం చెందాయన్నారు. ఇతర దేశాల నుంచి కూడా పెద్ద మొత్తంలో అక్రమంగా మత్తు పదార్థాలు దిగుమతి అవుతున్నాయని, దీన్ని అరికట్టడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. డ్రగ్స్ గంజాయి, తదితర మత్తు పదార్థాల కారణంగా చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో విచ్చలవిడిగా అశ్లీలత వ్యాప్తి చెంది యువతను దారితప్పుతోందని, వీటిని అరికట్టేందుకు సమాజం బలమైన ఉద్యమాలతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా గ్రామీణ స్థాయి నుంచి ఐద్వా ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తూ మహిళలను చైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు. సెమినార్‌లో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి, అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, తుమ్మల పద్మ, ఎండి.సుల్తానా, పాతూరి గోవర్ధన్, పాల్గొన్నారు.

విద్యార్థులకు బకాయిలు చెల్లించాలి

ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చత్రపతి చౌహాన్



ఉరితాళ్లతో నిరసన తెలుపుతున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

నల్లగొండ టౌన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చత్రపతి చౌహన్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో ఉరితాళ్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న రూ.8,500 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. అధికారంలోకి వస్తే విద్యారంగ, నిరుద్యోగ సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి, గ్యారెంటీల గారెడీతో అధికారం దక్కించుకొని రెండేళ్లయినా పట్టించుకోవడం లేదన్నారు. ఫీజు బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రైవేట్ డిగ్రీ, వృత్తి విద్య కళాశాలలకు రెండుసార్లు తాళాలు వేసిన దుస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర యూనివర్సిటీల కోకన్వీనర్ మౌనేశ్వర్ చారి, ఎంజీయూ అధ్యక్ష, కార్యదర్శులు హనుమాన్‌చారి, మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్, సతీష్, సంపత్, శంకర్, సూర్య, విజయ్, సాయి, నరసింహ, శివ చరణ్, శివ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నిశీథిలో.. విషాదాలు


చిట్యాలలో చీకట్లో బస్సును ఢీకొట్టిన లారీ(ఫైల్)

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని జాతీయ రహదారులు నిత్యం నెత్తురోడుతున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారులపై ఏదో ఒక చోట ప్రమాదం జరిగి ప్రాణాలు పోతున్నాయి. ప్రధానంగా వేగంతో పాటు తెల్లవారుజామున నిద్రమత్తులో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మూడు జిల్లాల పరిధిలోని హైదరాబాద్-విజయవాడ హైవేపై బ్లాక్‌స్పాట్‌లు గుర్తించినా ప్రమాదాల నివారణ చర్యలు సరిగ్గా చేపట్టలేదు.

హైదరాబాద్-విజయవాడ రహదారిపై

(ఆంధ్రజ్యోతి-చౌటుప్పల్ రూరల్)

యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారిపై ఈ ఏడాదిలో 119 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల్లో 25 మంది మృతి చెందారు. 102 మంది క్షతగాత్రులయ్యారు. ప్రమాదాలు ఎక్కువగా తెల్లవారుజామున జరుగుతున్నాయి. ఈ హైవేపై నిత్యం సుమారు 70వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అతి వేగం, నిద్ర మత్తు, హైవే రోడ్డు నిర్మాణ సైతం సక్రమంగా నిర్మించకపోవడం ప్రమాదాలకు కారణమవుతున్నాయి. డివైడర్ మధ్యలో ఎత్తైన మొక్కలు లేకపోవడంతో వాహనాల లైట్ల వెలుతురు ఎదురు వాహనాలపై పడటంతో కూడా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. నామమాత్రంగానే పోలీసుల పెట్రోలింగ్ సాగుతోంది.

నార్కట్‌పల్లి: నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండల పరిధిలోని హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారిపై ఈ ఏడాదిలో 41 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. 31 మంది మృతి చెందగా 34మంది గాయపడ్డారు. రెండు ప్రమాదాల్లో ఇద్దరి చొప్పున చనిపోయారు. ప్రమాదాల్లో ఎక్కువగా తెల్లవారుజామున జరగ్గా, అతివేగమే ప్రమాదాల తీవ్రతకు కారణంగా పోలీసులు భావిస్తున్నారు.

ప్రమాదాలతో సమానంగా మృతుల సంఖ్య

(ఆంధ్రజ్యోతి-చిట్యాల రూరల్)

నల్లగొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో ఈ ఏడాదిలో 26రోడ్డు ప్రమాదాలు జరగ్గా 26మంది మృతి చెందారు. 42మంది గాయపడ్డారు. అత్యధికంగా ప్రమాదాలు వేకువజామున, అర్ధరాత్రి, సాయంకాలం జరుగుతున్నాయి. త్వరగా గమ్యం చేరుకోవాలనే తొందరలో వేగంగా వాహనాలను నడపటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. మండలంలో గుండ్రాంపల్లి, వెలిమినేడు, పెద్దకాపర్తితో పాటు వట్టిమర్తి స్టేజీని బ్లాక్‌స్పాట్‌లుగా పోలీసులు గుర్తించారు. ప్రమాదాల నివారణంలో భాగంగా పెద్దకాపర్తి వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు జరుగుతున్నాయి. చిట్యాల పోలీసులు ఉదయం, రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు.

జంక్షన్లు, యూటర్న్‌ల వద్దే

(ఆంధ్రజ్యోతి-కేతేపల్లి)

నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల పరిధిలో ఈ ఏడాదిలో 9 ప్రమాదాల్లో ఐదుగురు మృతి చెందగా 8మంది తీవ్రంగా గాయపడ్డారు. గత ఏప్రిల్ 13న చీకటిగూడెం బస్‌స్టేజీ వద్ద గల యూటర్న్ వద్ద జరిగిన ప్రమాదంలో ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు. ఇనుపాముల నుంచి నకిరేకల్ పట్టణానికి వెళ్లేందుకు వీలుగా వైజంక్షన్ ఉంది. ఈ జంక్షన్ నుంచి నకిరేకల్ మండలంలోని 10 గ్రామాల ప్రజలతో పాటు కేతేపల్లి మండలంలోని 13గ్రామాల ప్రజలు నకిరేకల్ పట్టణంలోకి వెళ్లాల్సి ఉంటుంది. ప్రతినిత్యం ఈ జంక్షన్ గజిబిజిగా ఉండి ప్రమాదాలు జరుగుతున్నాయి.

మునగాల: సూర్యాపేట జిల్లా మునగాల మండల పరిధిలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఒక ఏడాదిలో 30 రోడ్డు ప్రమాదాలో 11మంది మృతి చెందారు. సుమారు 30 మందికి పైగా గాయపడ్డారు. వాహనాల అతి వేగం, నిద్ర మత్తుతోనే నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.

అమ్మో హైవే-2


చిట్యాల సమీపంలో ప్రమాదంలో నుజ్జయిన కారు(ఫైల్)

నిద్రమత్తుకు ముగ్గురు పోలీసు అధికారులు

చౌటుప్పల్ మండలంలోని ఖైతాపురంలో తెల్లవారుజాము జరిగిన రోడ్డు ప్రమాదంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు పోలీసు అధికారులు మృతి చెందారు. ప్రమాదం జరిగిన తర్వాత ఆ ప్రాంతంలో ప్రమాదాల నివారణకు సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటుచేశారు. ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ అధికారులు కాని హైవే అథారిటీ, పోలీసు అధికారులు కాని ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు.

హైదరాబాద్-భూపాలపల్లి హైవేపై

(ఆంధ్రజ్యోతి-బీబీనగర్)

యాదాద్రిభువనగిరి జిల్లాలో అతిపెద్ద హైవేల్లో హైదరాబాద్-భూపాలపల్లి జాతీయ రహదారి ఒకటి. ఈ హైవేపై రోడ్డు ప్రమాదాలతో ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి. వాహనాలు నడిపే సమయంలో చిన్నతప్పిదాలతో ప్రమాదాల బారిన పడి విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు. కుటుంబ పెద్దలను కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఈ నెల 25వ తేదీ వరకు బీబీనగర్ మండలంలోని ఈ హైవేపై 34 రోడ్డు ప్రమాదాలు జరగ్గా 10మంది మృతి చెందారు. 26 మంది క్షతగాత్రులయ్యారు. ఈ ప్రమాదాలు అతి వేగం, నిబంధనలు పాటించకపోవడం వల్లే జరిగినవి. జిల్లా పరిధిలోని యాదాద్రి క్షేత్రంతో పాటు భువనగిరి స్వర్ణగిరి దేవాలయం, భువనగిరి శివారు లోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం ఉంది. ఇక్కడి హైదరాబాద్ నుంచే కాకుండా అనేక ప్రాంతాల నుంచి ప్రతీ మంగళవారం శని, ఆదివారాలతో పాటు సెలవు దినాల్లో పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తారు. హైవే రద్దీగా ఉంటుంది. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

రాత్రి వేళల్లోనే...

భువనగిరి రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జనవరి నుంచి ఈ నెల 26వ తేదీ వరకు 63 రోడ్డు ప్రమాదాలు జరగ్గా 19 మంది మృతి చెందారు. 46 మంది గాయపడ్డారు. ప్రధానంగా హైదరాబాద్-భూపాలపల్లి(165) జాతీయరహదారిపై అనంతారం


బీబీనగర్ సమీపంలోని ఎయిమ్స్ వద్ద అతి వేగంతో అదుపుతప్పి బోల్తా పడిన కారు(ఫైల్)

చౌరస్తా, రాయిగిరి- జమ్మాపూర్ వద్ద, గజ్వేల్-చిట్యాల (161హెచ్) జాతీయ రహదారిపై వడపర్తి, హన్మాపూర్ వద్ద పోలీసులు హాట్‌స్పాట్‌లను గుర్తించారు. అయినా ప్పటికీ ఆయా ప్రాంతాల్లో ఎలాంటి హెచ్చరికలకు బోర్డులు ఏర్పాటు చేయలేదు. ఈ ప్రమాదాలు రాత్రి వేళల్లోనే ఎక్కువగా జరుగుతున్నాయి. జాతీయ రహదారికి సంబంధించి హైవే పెట్రోలింగ్ వ్యవస్థ పని చేస్తున్నప్పటికీ ప్రమాదాలు జరిగిన వెంటనే ఘటనా స్థలానికి సకాలంలో వెళ్లకపోవడంతో ప్రాణనష్టం జరుగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

నివారణ చర్యలు తీసుకుంటున్నాం



నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలను ఓవర్‌టేక్ చేయాలనే ప్రయత్నంలో ప్రమాదాలకు కొనితెచ్చుకుంటున్నారు. డ్రైవర్లకు అవగాహన కల్పిస్తూ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్నా కేసులు నమోదు చేస్తున్నాం. అయినా ఆశించిన ఫలితాలు రావడంలేదు.

● ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌హెచ్‌వో, బీబీనగర్

పెట్రోలింగ్‌కు డీజిల్ కరువు

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేటక్రైం)

జాతీయరహదారులపై ప్రమాదాల నివారణకు, నష్టనివారణ చర్యలకు ఎంతో ఉపయోగపడే పెట్రోలింగ్ వాహనాలు నామమాత్రంగా పనిచేస్తున్నాయి. కేవలం ఎక్కడో ఒక చోట నిలుపుకుని ఉంటున్నారు. హైవే పెట్రోలింగ్ వాహనాలకు పెట్రోలింగ్ చేసేందుకు సరిపడా డీజిల్ కేటాయింపులు లేకపోవడంతో పెట్రోలింగ్ చేయకుండా ఎక్కడో ఒక చోట పార్కింగ్ చేస్తున్నట్లు సమాచారం. సూర్యాపేట పరిధిలో గతంలో పెట్రోలింగ్ చేసిన వాహనాన్ని ఇటీవల నిలిపివేశారు. దీంతో పెట్రోలింగ్ అనేది నామమాత్రంగా మారింది.

45 గొర్రెలు అపహరణ

భువనగిరి రూరల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండలం వడపర్తి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు 45 గొర్రెలు అపహరించారు. గ్రామానికి చెందిన మేడబోయిన బాలయ్య తన 150 గొర్రెలను మందలోకి తోలి ఇంటికి వెళ్లాడు. మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గొర్రెల మంద ఫెన్సింగ్‌ను ధ్వంసం చేసి సుమారు 45 గొర్రెలను వాహనంలో అపహరించుకుపోయారు. గొర్రెలను అపహరిస్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. నలుగురు వ్యక్తులు వాహనంలో గొర్రెలను అపహరించుకుపోయినట్లు గ్రామస్థులు పేర్కొంటున్నారు. సంఘటనా స్థలాన్ని భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌వో అనిల్‌కుమార్ పరిశీలించారు. బాధితుడి కుమారుడు మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా గొర్రెల దొంగలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ పోలీసులను కోరారు.

దాడిచేసిన వారికి జైలు శిక్ష, జరిమానా

వలిగొండ, రామన్నపేట, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించి దాడి చేసిన ఆరుగురు నిందితులకు సంవత్సరం జైలుశిక్ష, జరిమానా విధిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి బుధవారం తీర్పు వెల్లడించారు. వలిగొండ, రామన్నపేట ఎస్‌ఐలు యుగేందర్‌గౌడ్, నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. వలిగొండ మండలంలోని నర్సాపురం గ్రామంలో 2019 అక్టోబరు 12న కొందరు యువతులు, మహిళలు బతుకమ్మ ఆడుతున్నారు. ఆదే గ్రామానికి చెందిన కావటి మహేష్, నరేష్, శివ, సుదర్శన్, ఎనుగుల ఉప్పలయ్య, జక్కుల రామకృష్ణ ఈలలు వేస్తూ మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించారు. ప్రశ్నించిన మహిళపై మరో వ్యక్తి ఐలయ్యపై నిందితులు దాడిచేసి గాయపర్చారు. బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్‌ఐ శివనాగప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన జడ్జి నేరం రుజువైనందున ఆరుగురు నిందితులకు సంవత్సరం జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.500 చొప్పున జరిమానా విధిస్తూ రామన్నపేట అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శిరీష తీర్పు వెల్లడించారు. ఆధారాలు సేకరించి సాక్ష్యులతో సకాలంలో కోర్టులో చార్జిషీట్ సమర్పించిన పోలీసులను జడ్జి అభినందించారు.

కెమికల్ ట్యాంకర్ నుంచి ఒలికిన కెమికల్

● ఎగిసిపడిన నురగలు, పొగలు ● కొర్లపహాడ్ టోల్‌ప్లాజా వద్ద ఘటన


టోల్‌ప్లాజా ఆవరణలో కెమికల్ ట్యాంకర్‌పై నీళ్లు చల్లుతున్న అగ్నిమాపక సిబ్బంది

కేతేపల్లి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): కెమికల్ ట్యాంకర్ అకస్మాత్తుగా టోల్‌ప్లాజా ఆవరణలో ఓ పక్కకు ఒరిగింది. దీంతో ట్యాంకర్‌లోని కెమికల్ ఒలికి రోడ్డుపై పడడంతో నురగలు, పొగలు ఎగిసి పడ్డాయి. ఈ సంఘటన నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని కొర్లపహాడ్ టోల్‌ప్లాజా వద్ద బుధవారం జరిగింది. స్థానికులు, కేతేపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపునకు కెమికల్ లోడుతో వెళుతున్న ఓ ట్యాంకర్ బుధవారం సాయంత్రం కొర్లపహాడ్ టోల్ ప్లాజాలో టోల్‌రుసుం చెల్లింపు అనంతరం కౌంటర్ నుంచి బయటకు వచ్చింది. సాంకేతిక సమస్యతో అక్కస్మాత్తుగా ట్యాంకర్ ఎడమ వైపునకు వాలిపోయింది. దీంతో ట్యాంకర్‌లోని రసాయనాలు రోడ్డుపైకి ఒలికాయి. కెమికల్ రోడ్డుపై పడగానే నురగలు, పొగలు వచ్చాయి. అప్రమత్తమైన టోల్‌ప్లాజా సిబ్బంది కేతేపల్లి పోలీసులు, నకిరేకల్ అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. టోల్‌ప్లాజాలోకి వచ్చే వాహనాలకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా సంఘటన జరిగిన ప్రాంతానికి సమీపంలోని టోల్ కౌంటర్లను మూసి వేశారు. ప్లాజాలో ఇరువైపులా చివరి వైపున గల కౌంటర్లకు వాహనాలను మళ్లించారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని క్రేన్‌ల సాయంతో ట్యాంకర్‌ను నిలిపారు. రోడ్డుపై నురగలు, పొంగలు ఎగిసి పడకుండా అగ్నిమాపక యంత్రాలతో నీరు చల్లారు. పరిస్థితి అదుపులోకి రావడంతో టోల్‌ప్లాజా సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం కెమికల్ ట్యాంకర్‌ను క్రేన్ల సాయంతో రోడ్డు పక్కకు తీసుకెళ్లారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి


అయాజ్ మృతదేహం

నల్లగొండ క్రైం, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లాకేంద్రంలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అయాజ్(23) కొద్ది రోజులుగా గడియారం సెంటర్‌లోని ఉర్సు ఉత్సవాల్లో ఓ దుకాణంలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఉర్సులోని షాపులో పనిచేస్తున్న అయాజ్ స్విచ్ బోర్డులో ప్లగ్ పెడుతున్న క్రమంలో విద్యుదాఘాతనికి గురయ్యాడు. స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు.

ప్రభుత్వ భూములు కబ్జా

● కుంటలు, ప్రభుత్వ భూములు రక్షణ కరువు ● ఆక్రమణల విలువ రూ.11కోట్లపై మాటే ● పట్టించుకోని రెవెన్యూ అధికారులు


రావి కుంటను ఆక్రమించి వరి సాగు చేసిన దృశ్యం

చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు యథేచ్ఛగా అక్రమణకు గురవుతున్నాయి. భూముల విలువలు భారీగా పెరగడంతో వాటిపై కబ్జాదారుల కన్ను వాటిపై పడింది. నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం కంపసాగర్ గ్రామ పరిధిలోని కోట్ల రూపాయలు విలువ చేసే కుంటలు, ప్రభుత్వ భూములను కొందరు కబ్జా చేశారు.

● ఆంధ్రజ్యోతి, త్రిపురారం

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ముందు గ్రామ ప్రజా అవసరాల కోసం ఆరు ఎకరాల 27కుంటలో రావికుంట ఏర్పాటైంది. తర్వాత కాలంలో సాగర్ కాల్వలు తీసిన తర్వాత ఈ కుంటను నీటితో నింపడానికి కాల్వ ఏర్పాటు చేశారు. తర్వాతి కాలంలో ఈ కుంట, కాల్వను కబ్జాదారులు ఆక్రమించారు. చదును చేసి వరి పంటను సాగు చేస్తున్నారు. దీని విలువ ఎకరానికి రూ.30లక్షల చొప్పున రూ.2కోట్ల వరకు ఉంటుందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. గ్రామ సమీపంలోని 8 సర్వే నెంబరులోని బండకుంట 2ఎకరాల 5కుంటల విస్తీర్ణంలో ఉంది. ఈ కుంటను ఆక్రమించి మట్టిపోసి ఇళ్ల ప్లాట్లుగా మార్చ డానికి ప్రయత్నిస్తున్నట్లు గ్రామస్థులు వాపోతున్నారు.

ఏనె గుట్ట మాయం

గ్రామానికి తూర్పు వైపున ఉన్న 26 ఎకరాల 10 గుంటల ప్రభుత్వ భూమి(ఏనెగుట్ట)ఉంది. ఇది సుమారు కిలో మీటరు పొడవునా విస్తరించి ఉంది. రాళ్లతో కూడి ఉండడంతో ఏళ్ల తరబడి పశువుల మేతకు ఉపయోగపడేది. కొంత కాలంగా ఏనె సమీపంలోని రైతులు రాళ్లను తొలగించి భూమిని చదును చేశారు. వరిసాగు చేస్తూ లాభాలు గడిస్తున్నారు. ఏనె మొత్తం లో పూర్తిగా పెద్ద రాళ్లు ఉన్న భూమి మినహా సుమారు 20 ఎకరాల వరకు ఆక్రమించారు. దీంతో కనీసం పశువులు మేత దొరికే పరిస్థితి లేకుండా పోయిందని, దీని విలువ సుమారు రూ.6కోట్ల వరకు ఉంటుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కోమటిగూడెం సమీపంలో



కంపసాగర్ పరిధిలోని కోమటిగూడెం సమీపంలోని 275 సర్వే నెంబరులో 18 ఎకరాల 10 కుంటలు ప్రభుత్వ భూమి ఉంది. సుమారు 10 ఎకరాల వరకు పూర్తి స్థాయిలో కబ్జా చేశారు. మిగతా భూమిలో ఏనె రాళ్లు ఉండడంతో చదును చేయలేని పరిస్థితిలో వదిలేశారు. ఈ భూమి విలువ సుమారు రూ.3కోట్లు ఉంటుంది. ఈ భూమిలో కొంత భాగాన్ని గ్రామస్థులు శ్మశానికి ఉపయోగిస్తున్న దానిని ఆక్రమించడంతో కొంత కాలంగా గ్రామస్థులకు, ఆక్రమణదారులకు మధ్య ఘర్షణలు జరుగుతున్నారు. ఈ విషయంపై కలెక్టర్ వరకు ఫిర్యాదులు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవు.

ఫిర్యాదులు బేఖాతరు

కంపసాగర్ గ్రామంలోని ఆక్రమణలకు గురైన పలు ప్రభుత్వ భూముల విలువ సుమారు రూ.11కోట్ల పైనే ఉంటుంది. కుంటలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై పాఠకుల సమాచారంతో 'ఆంధ్రజ్యోతి' పలు పర్యాయాలు కథనాలు ప్రచురించింది. గ్రామస్థులు తహసీల్దార్‌తో పాటు ఆర్డీవో, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆక్రమణలను పరిశీలించిన రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకుండా వదిలేయడం ఆక్రమణదారులకు వరంగా మారింది. ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా అధికారుల నుంచి స్పందన ఉండటం లేదని, సర్వేయర్ లేరని చెప్పి సమస్య నుంచి తప్పుకుంటున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నాతాధికారులు ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

సర్వేయర్ల కొరత ఉంది

సర్వేయర్‌ల కొరతతో కొంత జాప్యం జరుగుతుంది. కంపసాగర్‌లోని ఆక్రమణలకు తొలగిస్తాం. కబ్జాకు గురైన కుంట, ప్రభుత్వ భూములను సర్వే చేపట్టి స్వాధీనం చేసుకుంటాం.

ప్రమీల, తహసీల్దార్, త్రిపురారం

అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు



ప్రజా అవసరాలకు ఉపయోగ పడే విలువైన భూములు ఆక్రమణలకు గురవుతున్నా.. అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అధికారులకు ఫిర్యాదులు చేసినా ఫలితం ఉండడం లేదు. ఆక్రమణదారులను గ్రామస్థులు ప్రశ్నిస్తే ఘర్షణకు దిగుతున్నారు. అంతా మా ఇష్టం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రజాఆస్తులను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.. అధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించాలి.

● మేదరి సైదులు, కంపసాగర్

తాటి గెలలను కాపాడుకున్నారు

● క్రేన్ సాయంతో కల్లు గీసిన గీత కార్మికులు ● యాదాద్రి భువనగిరి జిల్లాలో గీత కార్మికుల వినూత్న ఆలోచన

చౌటుప్పల్ రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గీత కార్మికులు తాటికల్లు తీయలేక పోయారు. వరుసగా మూడు నాలుగు రోజులు కల్లు తీయకపోతే తాటి గెలలు ఎండిపోతాయి. ఆ ప్రమాదం నుంచి గట్టెక్కడానికి, తాటి గెలలను కాపాడుకోవడానికి ఇద్దరు గీత కార్మికులు వినూత్నంగా ఆలోచించి క్రేన్ సహాయంతో కల్లు గీసి తాటి కల్లు గెలలను కాపాడుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన లగ్గోని పాండు, బుచ్చయ్యలు గీత వృతిపై ఆధారపడి జీవిస్తున్నారు. మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో తాటి చెట్లు ఎక్కలేకపోయారు. అసలే కల్లు సీజన్ కాకపోవడంతో ఉన్న కల్లు వచ్చే చెట్లను కాపాడుకోవాలని ఆలోచించారు. బుధవారం చౌటుప్పల్‌కు వెళ్లి రూ.3 వేలు చెల్లించి క్రేన్ మాట్లాడుకున్నారు. క్రేన్‌ను తాటి వనానికి రప్పించారు. ఇద్దరూ క్రేన్‌లో నిలబడి తాటి చెట్లపైకి వెళ్లి 10చెట్ల కల్లును తీశారు. కల్లు తాగడానికి పనికిరాకున్నా.. గెలలను కాపాడుకోవడానికి ఈ ఆలోచన చేశారు. ఈ సందర్భంగా గీత కార్మికులు మాట్లాడుతూ కల్లు తీయకపోతే గెలలు ఎండిపోయే ప్రమాదం ఉందని, వ్యయం అయినా, గెలలను కాపాడుకున్నామని తెలిపారు.


పంతంగిలో క్రేన్‌పై తాటి చెట్టు పైకి వెళుతున్న గీత కార్మికుడు పాండు

నాలుగు గంటలు వర్షంలో తడుస్తూ..

నార్కట్‌పల్లి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మొంథా తుపాను ప్రభావంతో ఎడతెరపి లేకుండా కురుస్తున్న ముసురులో కూడా నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి తన విధులను, బాధ్యతను సమర్థంగా నిర్వహించాడో అసిస్టెంట్ లైన్‌మెన్. తెగిన విద్యుత్ లైన్ ప్రదేశాన్ని గుర్తించేందుకు సుమారు నాలుగు గంటల పాటు ముసురులో తడుస్తూనే వెళ్లి సమస్యను గుర్తించి నాలుగు గ్రామాల గృహ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా అయ్యేలా చేశాడు. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని నక్కలపల్లిలో 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఉంది. ఈ సబ్ స్టేషన్ ద్వారా నక్కలపల్లితో పాటు సమీప గ్రామాలైన బాకిగూడెం, తుర్కబావి గూడెం, గద్దగూటిబావి తదితర గ్రామాలకు 11 కేవీ లైన్ ద్వారా గృహ విద్యుత్ సరఫరా జరుగుతోంది. మధ్యాహ్నం 1.30గంట ప్రాంతంలో సబ్‌స్టేషన్ ఆపరేటర్ ఏఎల్ఎం బండారు వెంకన్నకు ఫోన్ చేసి విద్యుత్ లైన్ తెగి సరఫరా నిలిచిపోయిందని సమాచారం ఇచ్చాడు. అయితే అప్పటికే ముసురు విడవకుండా కురుస్తూనే ఉంది. ఐనా కురుస్తున్న ముసురును కూడా లెక్కచేయని ఏఎల్ఎం వెంటనే సమస్యను గుర్తించేందుకు ట్రిప్ అయిన సంబంధిత విద్యుత్ లైన్ వెంట వెళ్తూ విద్యుత్ స్థంభాల తీగలను పరిశీలించాడు. చివరకు నక్కలపల్లి ఊరు చివర బతుకమ్మ కుంటలో ఉన్న 30వ పోల్ వద్ద విద్యుత్ లైన్ తీగ తెగి ఉన్నట్లు గుర్తించాడు. వెంటనే ఆలోచించకుండా విద్యుత్ స్థంభం ఎక్కి 20 నిమిషాల్లోనే సమస్యను పరిష్కరించి పై నాలుగు గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించాడు.


లైన్‌సరిచేస్తున్న ఏఎల్ఎం వెంకన్న

పెట్రోల్‌లో నీళ్లు.. వాహనదారుల నిరసన

కొండమల్లేపల్లి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలకేంద్రంలోని సాగర్ రోడ్డులో గల హెచ్‌పీ పెట్రోల్‌బంక్‌లో బుధవారం పెట్రోల్‌లో నీళ్ల కలిపి విక్రయిస్తున్నట్లు వాహనదారులు ఆరోపిస్తున్నారు. బుధవారం 20మంది వాహనదారులు సదరు పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ పోయించుకోగా కొంత దూరం పోగానే వాహనాలు ఆగిపోయి ఇబ్బందులు పడ్డారు. అనుమానం వచ్చి మెకానిక్ వద్దకు వెళ్లగా పెట్రోల్‌లో నీళ్ల కలిపినట్లు నిర్ధారించుకొని బంక్ నిర్వాహకులను నిలదీశారు. బాటిల్‌లో పెట్రోల్‌లో నీటి శాతం అధికంగా ఉండడంతో వాహన దారులు బంక్ ఎదుట నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న దేవరకొండ ఆర్డీవో ఆదేశాల మేరకు అధికారులు పెట్రోల్ బంక్‌ను మూసివేశారు.

కాకితో కుటుంబం అనుబంధం

● మృతిచెందడంతో తీవ్ర మనోవేదన


అస్వస్థతకు గురైన కాకికి వైద్యం చేస్తున్న వైద్య సిబ్బంది (ఫైల్)

దేవరకొండ, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దేవరకొండ పట్టణానికి చెందిన షేక్ యూసుఫ్ సఫియా కుటుంబానికి ఆరు నెలలకుపైగా కాకితో అనుబంధం ఏర్పడింది. పట్టణంలో పూల వ్యాపారం చేసే యూసుఫ్ సిల్వర్ జూబ్లీక్లబ్ ప్రాంతం కాలనీలో నివాసం ఉంటు న్నాడు. ఆరు నెలల క్రితం ఒక కాకి వారి ఇంటికి వచ్చి ఇంటి మీద వాలింది. గమనించిన యూసుఫ్ కుటుంబ సభ్యులు కాకికి బియ్యం గింజలు, చిరుధాన్యాలు, అన్నంతోపాటు అప్పుడప్పుడు చికెన్ కూడా ఆహారంగా వేసేవారు. దీంతో కాకి ఉదయం నుంచి సాయంత్రం వరకు యూసుఫ్ ఇంటి ఆవరణంలోనే తిరుగుతూ కుటుంబంలో ఒక్కరిగా ఉండేది. కాకి ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంటి పరిసరాల్లో ఉండి రాత్రికి వెళ్లిపోయేది. రెండు రోజుల క్రితం యథావిధిగా వచ్చిన కాకి వేసిన ఆహారం తీసుకోలేదు. దీంతో అనుమానం వచ్చిన యూసుఫ్ కుటుంబ సభ్యులు కాకి అస్వస్థతకు గురైందని తెలుసుకొని ఈ నెల 28న దేవరకొండ పశు వైద్యశాలకు సఫియాబేగం వైద్యం కోసం కాకిని తీసుకెళ్లింది. వెటర్నరి అసిస్టెంట్ కవిత కాకి అస్వస్థతకు గురైందని తెలుసుకొని ఇంజక్షన్ ఇచ్చి చికిత్స చేశారు. కాకిని ఇంటికి తీసుకురాగా అప్పటికే అస్వస్థతతో ఉన్న కాకి బుధవారం మృతిచెందింది. ఆరు నెలలకుపైగా రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంటి ఆవరణంలోనే ఉంటూ కుటుంబంలో ఒకరిగా తిరిగిన కాకి మృతిచెందడంతో యూసుఫ్ కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది.

మూసీ పరవళ్లు..దుందుభి దూకుడు

● జిల్లా అంతటా తుఫాన్ ప్రభావం ● స్తంభించిన రాకపోకలు





అలుగుపోస్తున్న భూదాన్‌పోచంపల్లి పెద్ద చెరువు, చౌటుప్పల్ మండలం పీపల్‌పహాడ్ వాగులో బైక్‌పై వెళ్తున్న వారిని కాపాడుతున్న స్థానికులు

బీబీనగర్/ భూదాన్‌పోచంపల్లి/ వలిగొండ/ గుండాల/ అడ్డగూడూరు/చౌటుప్పల్ రూరల్/ సంస్థాన్ నారాయణపురం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ ప్రభావంతో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మూసీకి వరద పోటెత్తింది. హైదరాబాద్ పరిసరా ప్రాంతాల్లో మంగళవారం నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా మూసీకి వరద ఉధృతి పెరిగింది. యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలో మూసీ పరవళ్లు తొక్కుతు ప్రవహిస్తుంది. బీబీనగర్, భూదాన్‌పోచంపల్లి మార్గంలో రుద్రవెల్లి- జూలూరు మధ్య లో లెవల్ బ్రిడ్జి పై నుంచి వరద ఉధృతంగా ప్రవహిస్తుంది. దాంతో ఉదయం నుంచే ఈ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. బీబీనగర్ మీదుగా పోచంపల్లి, చౌటుప్పల్ ప్రాంతాలకు నడిచే ఉప్పల్ , యాదగిరిగుట్ట డిపో బస్సులను రద్దు చేశారు. రెండు మండలాల గ్రామాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఇతరత్ర పనుల మీద భట్టుగూడెం, పెద్దరావులపల్లి, మక్తానంతారం, పిలాయిపల్లి మార్గాల మీదుగా రాకపోకలు కొనసాగించాల్సిన పరిస్థితి ఇక్కడి ప్రజలకు దాపురించింది.కాగా ఇటీవల మూసీకి వరదలు పోటెత్తడంతో రుద్రవెల్లి - జూలూరు లో లెవల్ బ్రిడ్జి కొంత మేర దెబ్బతింది. జూలూరు వైపు బ్రిడ్జి రోడ్డు మార్గం కొట్టుకుపోగా రుద్రవెల్లి వైపు బ్రిడ్జి అడుగు భాగం కొంత మేర కూలిపోయింది. అయినప్పటికి తాత్కాలిక మరమ్మతులతో రాకపోకలు కొనసాగుతున్నాయి. ఇప్పుడు మరోసారి మూసీకి వరద తాకిడి పెరగడంతో బ్రిడ్జి పరిస్థితి ఏమిటని సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నీటి ప్రవాహం తగ్గితే తప్పా పరిస్థితి ఏమిటని అర్థం కాకుండా ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్న కారణంగా ఎక్కడ ధాన్యం తడిసిన దాఖలాలు కనిపించలేదు. భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మూసీ పరివాహక ప్రాంతాల్లోని బ్రిడ్జీలపై సంచరించవద్దని భూదాన్‌పోచంపల్లి తహసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎంఆర్ఐ వెంకటిరెడ్డి, ఎస్ఐ భాస్కర్‌రెడ్డి హెచ్చరించారు. మూసీ పరివాహక ప్రాంతమైన భూదాన్‌పోచంపల్లి మండల వ్యాప్తంగా చెరువులన్నీ జలకళ సంతరించుకున్నాయి. వలిగొండ మండలంలో 64.8మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. సంగెం పరిధిలోని భీమలింగం వద్ద మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. సంగెం బొల్లెపల్లి గ్రామాల నడుమ ఉన్న లో లెవల్ కల్వర్టు పై నుండి వరద నీరు భారీగా ప్రవహించడం వల్ల ముందస్తు జాగ్రత్తగా భారీ కెడ్లను ఏర్పాటు చేసి అధికారులు రాకపోకలను నిలిపివేశారు. సమీప ప్రాంత ప్రజలు మండల కేంద్రం మీదుగా సుమారుగా 20కి.మీ దూరం చుట్టూ తిరిగి తమ గమ్యస్థానాలకు వెళ్లాల్సి వస్తోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రొద్దటూరు, వర్కట్‌పల్లి గ్రామాల నడుమ మూసీ భారీగా ప్రవహించడంతో ప్రజల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. కురుస్తున్న ముసురు నేపథ్యంలో మూసీ పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. పత్తి వరి సాగు చేసిన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాలలో రాశులుగా పోసిన వరి ధాన్యం తడిచి మొలకెత్తే ప్రమాదం ఉందని రైతులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు. గుండాల- నూనెగూడెం గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జిపై నుంచి ఏరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది.

● అడ్డగూడూరు మండలంలోని డి.రాపాక గ్రామంలో పోత్తిరెడ్డికుంటా ఉప్పొంగడంతో వరద నీరు ఇళ్లలోకి చేరింది. ఎస్.ఐ వెంకట్‌రెడ్డి తన సిబ్బందితో కుడిపోయిన కాల్వను రెండు జెసీబీల సహాయంతో కాల్వపూడిక తొలగించారు. అడ్డగూడూరు- గోవిందపురం గ్రామాలలో లో- లోలెల్ వంతనపై నీరు ప్రవహించడంతో ఇరు గ్రామాల రాకపోకలు నిలిచిపోయాయి. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రభావంతో బిక్కేరు వాగు నీటి ప్రవాహం పెరిగింది. అజీంపేట గ్రామానికి చెందిన పోగుల సత్తయ్య ఇల్లు వర్షాల కారణంగా కులిపోయింది.

● చౌటుప్పల్ మండలంలోని మండలంలోని మల్కాపురం, తంగడపల్లి, ఖైతాపురం, పంతంగి, దేవలమ్మనాగారం చెరువులు ఉధృతంగా అలుగుపోస్తున్నాయి. పత్తి వరి పంటలు నీట మునిగాయి. ఎస్ లింగోటం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వరదనీరు చేరడంతో సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్ ఆధ్వర్యంలో జేసీబీ తో వరద నీరు మళ్లించారు. పీపల్‌పహడ్ వాగులో బైక్‌పై కొట్టుకుపోతున్న ప్రయాణికులను స్థానికులు కాపాడారు. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ తగ్గింది. వివాహది, శుభకార్యాలపై వర్షం ఎఫెక్ట్ పడింది. చౌటుప్పల్ పట్టణంలోని రామ్‌నగర్, విద్యానగర్ కాలనీలో ఇద్దరు వ్యక్తులు అనారోగ్యంతో మృతిచెందారు. వారి అంత్యక్రియలు వర్షంలోనే చౌటుప్పల్ శ్మశాన వాటికలో నిర్వహించారు. వర్షంతో అనేక మంది బంధువులు రాలేకపోయారు. కట్టెలు లభ్యం కాక ఇబ్బంది పడ్డారు.

● సంస్థాన్ నారాయణపురం మండలంలోని కడీలబాయి తండాలో కేలోతు రంజియాకు చెందిన రేకుల ఇల్లు కూలిపోయింది. ప్రమాద సమయాన ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. సుమారు 5 లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని కుటుంబ సభ్యులు తెలిపారు. సర్వేల్ గ్రామంలో కొత్తచెరువు నిండి అలుగు పోస్తోంది. దీంతో అలుగు కింది భాగంలో ఉన్న రైతుల పత్తి చేలలోకి వరద నీరు రావడంతో కొంత మేరకు నష్టం వాటిల్లింది.



బీబీనగర్ మండలంలో మూసీ ఉధృతి

పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

డిండి : తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. డిండి మండలంలో రాకపోకలు స్తంభించాయి. కందుకూరు వాగు కాజ్‌వే పై నుంచి నాలుగు అడుగుల మేర వరదనీరు ప్రవహించడంతో దేవరకొండ నుంచి కందుకూరు మీదుగా డిండికి రాకపోకలు నిలిచిపోయాయి. సింగరాజుపల్లి రిజర్వాయర్ నిండడంతో డిండి నుంచి వీరబోయినపల్లి మీదుగా సింగరాజుపల్లి రహదారిపై రాకపోకలు నిలిచాయి. సింగరాజుపల్లి నుంచి చారకొండకు, నిజాంనగర్ నుంచి కందుకూరు వెళ్లే ప్రధాన రహదారులపై నీటి ప్రవాహం పెరగడంతో రాకపోకలు స్తంభించాయి. దేవరకొండ, డిండి ప్రధాన రహదారిపై లింగమయ్య వంపు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పోలీసులు వాహనాల రాకపోకలు నిలిపివేశారు. దాసరి నెమలిపూర్ తండాకు చెందిన రమావత్ లక్ష్మీపతి తన రెండు ఎద్దులను పొలంలో చెట్టుకు కట్టివేయడంతో వాగు నీరు చుట్టుముట్టింది. ఎద్దులను కాపాడుకునేందుకు నీటిలో చిక్కుకుపోవడంతో స్థానిక యువకులు తాళ్ల సహాయంతో రైతును కాపాడారు. రూ.1లక్ష 70వేల విలువజేసే ఎద్దులు వాగునీటిలో మునిగి చనిపోయాయి.

ఉధృతంగా ప్రవహిస్తున్న దుందుభి నది: దుందుభి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. డిండి ప్రాజెక్టుకు 36వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉన్నట్లు నీటి పారుదలశాఖ అధికారులు చెబుతున్నారు. అంతే మోతాదులో స్పిల్‌వే, వియర్‌ల మీదుగా నీరు దిగువకు విడుదలవుతోంది. డిండి ప్రాజెక్టు వియర్ నుంచి వచ్చే నీరు వెళ్లేందుకు శ్రీశైలం - హైదరాబాద్ ప్రధాన రహదారి 765పై నిర్మించిన బిడ్జి నీటి తాకిడికి కోతకు గురైంది. దీంతో బిడ్జిపై ప్రమాదం పొంచి ఉంది.

నీటి ఉధృతికి తట్టుకొని నిలబడిన డిండి ప్రాజెక్టు: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నిజాంకాలంలో 1942లో నిర్మించిన డిండి ప్రాజెక్టు దుందుభి నీటి ఉధృతిని తట్టుకొని నిలబడింది. స్పిల్‌వే మీదుగా రెండున్నర అడుగుల మేర నీరు దిగువకు విడుదలవుతుంది. దుందుభి వాగు నుంచి 36వేల క్యూసెక్కుల నీరు డిండి ప్రాజెక్టుకు వచ్చి చేరుతుంది. డిండి ప్రాజెక్టు చరిత్రలో ఈ వరదను చూడలేదని వృద్దులు చెబుతున్నారు. ప్రాజెక్టు లోపలి భాగంలో రివిట్‌మెంట్‌ను దాటి మట్టికట్టను నీటి అలలు తాకుతున్నాయి. ఇంతటి వరదను తట్టుకొని నిలబడిన డిండి ప్రాజెక్టు ఆనాటి పనితనాన్ని స్థానికులు చర్చించుకుంటున్నారు.

శ్రీశైలం - హైదరాబాద్ రహదారిపై నిలిచిపోయిన రాకపోకలు

శ్రీశైలం - హైదరాబాద్ ప్రధాన రహదారి 765పై బుధవారం సాయంత్రం నుంచి వాహనాల రాకపోకలను పోలీసులు నిలిపివేశారు. వియర్ దిగువన 765 జాతీయ రహదారిపై 2015లో నిర్మించిన బిడ్జి నీటి ఉధృతికి కోతకు గురైంది. దీనిపై వాహనాలు వెళ్లేందుకు ప్రమాదం పొంచి ఉండడంతో వాహనాలను ఉప్పునూతల, డిండి పోలీసులు నిలిపివేశారు. బుధవారం సాయంత్రానికి దుందుభి వాగుకు మరింత వరద ప్రవాహం పెరిగింది. దీంతో జాతీయ రహదారిపై ఉన్న బిడ్జికి తీవ్ర నష్టం జరుగుతుందని అధికారులు తెలుపుతున్నారు. డిండి వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున డిండి వాగు పరివాహక ప్రాంతంలోని ప్రజలు వాగును దాటరాదని తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐ బాలకృష్ణ హెచ్చరించారు. వాగుదాటే ప్రయత్నం చేయకూడదని మత్స్యకారులు చేపలవేటకు వెళ్లకూడదని రెవెన్యూ అధికారులు తెలిపారు.

ముంచెత్తిన వాన



శాలిగౌరారం మండలం ఉట్కూరులో వరదను పరిశీలిస్తున్న అధికారులు

శాలిగౌరారం :మండలంలో దాదాపు 12సెంటీమీటర్ల వర్షపాతం నమోదైయింది. 30 ఏళ్ల తరువాత ఇటుకులపహాడ్ చెరువు, భైరవునిబండలోని గోరీల చెరువు 15 ఏళ్ల తరువాత, ఆకారం గ్రామ చెరువు 10 ఏళ్ల తరువాత నిండి అలుగుపోసింది. శాలిగౌరారం నుంచి మాదారం వెళ్లే రహదారిలో ఊట్కూరు వద్ద కాజ్ వే పై నీరు భారీగా ప్రవహించడం అధికారులు రాకపోకలు నిలిపి వేశారు. ఊట్కూరు నుంచి బండమీదిగూడెం గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసమై రాకపోకలు నిలిచి పోయాయి.మండలం పలు ప్రాంతాల రోడ్లు, కల్వర్టులను పాఠశాల భవనాలు, చెరువులను కుంటలను శాలిగౌరారం తహసీల్దార్ బిట్ల వరప్రసాద్, ఎంపీడీవో గార్లపాటి జ్యోతి లక్ష్మి సిబ్బందితో పరిశీలించారు చేతికొచ్చిన వందలాది ఎకరాలల్లో వరిచేలు నేల కొరిగాయి. కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడిసి ముద్దయింది. చేతికొచ్చిన పత్తి చేను రంగు మారి కుళ్లిపోతుంది.

● నాంపల్లి :మండలంలో శేషాలేటివాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో నాంపల్లి నుంచి చండూరు, ముష్టిపల్లి వాగు పొంగి ప్రవహించడంతో దేవరకొండ నుంచి నాంపల్లి రాకపోకలు నిలిచిపోయాయి. చెరువులు, కుంటలు నిండి అలుగులు పోశాయి. పంటనష్టంపై అంచనా వేస్తున్నామని ఏవో బండారు శివ తెలిపారు. ముష్టిపల్లిలో కాపులకుంట తెగిపోయి కుంట కింది భాగంలో భారీగా పత్తి, వరి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయింది. అధికారులు త్వరలో కుంట గండి పూడ్చాలని రైతులు అన్నారు.

ఉరుమడ్ల-నేరడ రోడ్డుపైకి చేరిన చెరువునీరు

చిట్యాలరూరల్ : చిట్యాల మండలం ఉరుమడ్ల శివారులో ఉరుమడ్ల-నేరడ మార్గంలో చెరువు నిండి నీరు రోడ్డుపైకి చేరింది. సమాచారమందుకున్న పీఆర్ ఈఈ కె. గిరిధర్, డీఈ మహేష్‌కుమార్, ఏఈ సందీప్ బుధవారం పరిశీలించారు. పిల్లాయిపల్లి కాల్వ నీరు పెద్దకాపర్తి చెరువు నిండి అలుగుపోస్తూ నీరు ఉరుమడ్ల చెరువులోకి చేరుకుంది. అక్కడి నుంచి నీరు పొలాల ద్వారా ఎలికట్టె చెరువులోకి వెళ్తుంది. ఉరుమడ్ల-నేరడ గ్రామాలకు వెళ్ళే రోడ్డులో సుమారు 150 అడుగుల మేరకు నీరు రోడ్డుపైకి చేరి దాదాపు అడుగున్నర ఎత్తులో ప్రవహిస్తే రోడ్డు పైకి చేరింది. నీరు రోడ్డుపైకి చేరడంతో రెండు గ్రామాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

● చింతపల్లి : మండల కేంద్రానికి చెందిన ఎండీ జహంగీర్ చాందిని కుమార్తె కలిసి రేకుల ఇంట్లో నివసిస్తున్నారు. పాత గోడలు కావడంతో పై కప్పు ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా ఆకస్మాత్తుగా ఇళ్ల ధ్వంసం కావడంతో దిక్కుతోచని స్థితిలో మునిగిపోయాడు. అధికారులు స్పందించి ఇందిరమ్మ పథకం కింద మంజూరు చేసే ఇళ్లలో తమకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

● నదిలో కోట్టుకుపోయిన పడవలు, వలలు

నాగార్జునసాగర్ :మొంథా తుఫాన్ సాగర్ మత్స్యకారులను నిండా ముంచింది. మంగళవారం నదిలో వేసిన వలలతో పాటు, నది ఒడ్డున ఉన్న పడవలు, వలలు గాలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో నదిలో కోట్టుకుపోయాయి. దీంతో మత్స్యకారుకలు సుమారు రూ. 5 లోల నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఈ ఎడాది ఆగస్టు నెలలో సాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరదలు రావడంతో ఒకసారి వలలు, పడవలు కొట్టుకుపోయాయని, ప్రస్తుతం బుధవారం మొంథా తుఫాన్ వలన వలలు, పడవలు కోట్టుకుపోయయని ఆవేదన వ్యక్తం చేశారు. పడవలు, వలలు కోల్పోయిన మత్స్యకారులల్లో ముసలయ్య, అప్పలరాజు, సత్యపురాజు, నాగరాజు, దేవుడు, యేసు, మసేను, కాశరాజు, రాజారావు, శ్రీను, కొండ ఉన్నారు.


రేపటి నుంచి మత్స్యగిరీశుడి బ్రహ్మోత్సవాలు

- కొలిచిన భక్తుల కొంగుబంగారం
- పుష్కరిణి తీర్థం అమృతతుల్యం
- కోరమీసాలు, నామాలతో శ్రీహరిదర్శనం
- రేపటి నుంచి నవంబరు 5 వరకు ఉత్సవాలు



శ్రీమత్స్యగిరి లక్ష్మీనర్సింహ స్వామిదేవాలయం (ఇన్‌సెట్‌లో) స్వామివారు

వలిగొండ, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధిలో మనోహరమైన, దివ్యమైన ఎత్తయిన కొండపైన స్వయంభూ శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి కొలువుదీరాడు. భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా శ్రీహరి పూజలందుకుంటున్నారు. ఈ పుణ్యక్షేత్రం మత్స్యాద్రిగా దినదిన ప్రవర్ధమానం గా విరాజిల్లుతోంది, పుష్కరిణిలో స్వామివారు నామాలు, కోరమీసాలతో మత్స్యం (చేప) అవతారంలో దర్శనమివ్వడం ఈ ఆలయ విశిష్టత. తీవ్ర కరువుకాలంలోనైనా పుష్కరిణిలోని నీరు ఎండిపో దు. ఈ కొలనుతీర్థం సర్వరోగ ప్రదాయనిగా పేరుగాంచింది. పుష్కరిణిలో స్నానం ఆచరించిన భక్తులు మన సారా నారసింహుడిని ఆరాధించి ఆ తీర్థాన్ని తమ పంట పొలాల్లో చల్లితే చీడ పీడలు, ఎలాంటి రోగాలైనా తొలగిపోయి పాడి పంటలు సమృద్ధి చెందుతాయని భక్తుల విశ్వాసం. అక్టోబరు 31 నుంచి నవంబరు 5వ తేదీ వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు దేవస్థానం పాలకమండలి, అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.



42 అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహం

మత్స్యగిరీశుడి సన్నిధికి చేరే మార్గంలో మేకల బండ వద్ద రెండు ఘాట్ రోడ్లు గుట్టపైకి చేరే ప్రదేశంలో భారీ ఎత్తయిన అభయాంజనేయ స్వామి విగ్రహం ఆకట్టుకుంటుంది. 42 పీట్ల ఈ విగ్రహాన్ని నార్మాక్ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్‌రెడ్డి తన సొంత నిధులతో నిర్మించాడు. మత్స్యగిరికి ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ముస్తాబైన ఆలయం

శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు అందంగా ముస్తాబైంది. గుట్టపైన చలువ పందిర్లు, ధగధగ మెరిసే విద్యుత్ దీపాలతో దేవాలయ ప్రాంగణం సర్వాంగ సుందరంగా దేవస్థాన పాలక మండలి, అధికారుల పర్యవేక్షణలో తీర్చిదిద్దారు.

ఉత్సవాలు సాగేదిలా..

అక్టోబరు 31 శుక్రవారం శ్రీ విష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణము, శ్రీ విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచనము, రక్షాబంధనం, అంకురార్పణ, ధ్వజపట ఆదివాసనం, నవంబరు 1న శనివారం యాగశాల ప్రవేశం, చతుస్థానార్చన, అగ్ని ప్రతిష్ఠ, పూర్ణాహుతి, ధ్వజారోహణం, బలిహరణం, బేరీ పూజ, దేవతాహ్వానము, నిత్యహోమాలు, నవంబరు 2న శ్రీ స్వయంభుస్వామి వారికి నవకలశ స్నపనం, హనుమత్ వాహన సేవా, బలిహరణం నివేదన, శ్రీవిష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణం, ద్వారాతోరణ ధ్వజకుంభ ఆరాధన, నవంబరు 3 సోమవారం ఉదయం ఎదుర్కోళ్ల మహోత్సవం, 11 గంటలకు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. నవంబరు 4 మంగళవారం శ్రీ సుదర్శన నారసింహ ఇష్టి, నివేదన, నవంబరు 5బుధవారం గరుడ వాహనసేవ, చక్రతీర్థం, దేవతోద్వాసనము, శ్రీ పుష్పయాగం, ద్వాదశారాధన, ధ్వజావరోహణం, ఏకాంతసేవ, రుత్విక్‌సన్మానం, ఉత్సవ పరిసమాప్తి వంటి కార్యక్రమాలు జరగనున్నాయి.

కొండపైకి చేరుకోవాలి ఇలా...



వలిగొండ మండల కేంద్రం నుంచి 12 కిలోమీటర్ల దూరంలో యాదాద్రిభువనగిరి జిల్లాకు 32 కిలోమీటర్ల దూరంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి గుట్ట ఉంది. దాతల సహకారంతో రెండు ఘాట్‌రోడ్ల ద్వారా వాహనాలపై భక్తులు చేరుకుంటారు. పూర్వకాలం నుంచి కాలినడకన మెట్ల మార్గం ద్వారా భక్తులు తరలివెళ్లి స్వామిని దర్శించుకుంటున్నారు. మెట్ల మార్గం నుంచి కూడా నూతన ఘాట్ రోడ్డు నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చారు. శని, ఆది, సోమవారాల్లో భక్తుల రాకతో కొండ కిటకిటలాడుతుంది. ఈ రమణీయమైన ప్రకృతి అందాలతో 1400 మీటర్ల ఎత్తయిన కొండపైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి మత్స్యావతారంలో కొలువుదీరి ఉన్నాడు.

నేత్రపర్వంగా బ్రహ్మోత్సవాలు



మత్స్యగిరి లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు సంప్రదాయబద్ధంగా, నేత్రపర్వంగా నిర్వహించనున్నారు. మహిమాన్వితమైన స్వయంభూ స్వామివారి బ్రహ్మోత్సవాలతో భక్తులు వేలాదిగా తరలివచ్చి కల్యాణాన్ని తిలకించాలి. స్వామివారి గర్భాలయ ప్రాంగణం బంగారు తాపడంతో అందంగా తీర్చిదిద్దాం.

- కొమ్మారెడ్డి నరేష్‌కుమార్‌రెడ్డి, చైర్మన్

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశాం. చలువ పందిర్లు, మంచినీరు. షామీయానాలు ఏర్పాట్లు చేశాం. బ్రహ్మోత్సవాలు తరలివచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశాం.

- మోహన్‌బాబు, ఈవో

లక్ష్మీ పుష్కరిణి నీరు నాణ్యమైనవే

● సీఎంవో ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు



లక్ష్మి పుష్కరిణిని పరిశీలిస్తున్న సీఎంవో ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు

యాదగిరిగుట్ట, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీపుష్కరిణిలో నీరు నాణ్యమైనవేనని సీఎంవో ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు కితాబునిచ్చారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి కొండికింద ఆధ్యాత్మిక వాడలో లక్ష్మి పుష్కరిణిని బుధవారం ఆయన పరిశీలించారు. మేడారం అభివృద్ధి పనుల పరిశీలనకు బయలుదేరిన ఆయన మార్గమధ్యలో ఆలయ పుష్కరిణిని కూడా పరిశీలించారు. గోదావరి నది జలాలు ఇక్కడ చేరుతుండగా భక్తులకు పవిత్ర జలాలతో పుణ్యస్నానాలు చేస్తున్నారు. టర్బీడీటీ (క్రిస్టల్ క్లియర్), క్లోరిన్ శుభ్రంగా ఉన్నట్లు వివరించారు. ఆయన వెంట ఇంజనీరింగ్‌శాఖ సీఈ వసంతనాయక్, ఇన్‌చార్జి ఎస్ఈ రామరావు ఉన్నారు.

యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా నిత్యపూజలు



కల్యాణం జరిపిస్తున్న పండితులు

యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి దివ్యక్షేత్రంలో బుధవారం స్వామివారికి నిత్యపూజలు వైభవంగా నిర్వహించారు. ప్రధానాలయం అష్టభుజి ప్రాకార మండపంలో స్వామిఅమ్మవార్లను అలంకరించి ప్రత్యేక వేదికపై తీర్చిదిద్ది సుదర్శన శతక పఠనాలతో హవనం నిర్వహించారు. అనంతరం గజవాహన సేవలో ఊరేగించి విశ్వక్సేనుడి తొలిపూజలతో నిత్య తిరుకల్యాణోత్సవ పర్వాలు ఆగమశాస్త్రరీతిలో నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ నిత్య పూజలు కొనసాగాయి. కొండపైన శివాలయంలో శ్రీపర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామికి రుద్రహవనం శైవాగమ పద్ధతిలో నిర్వహించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 9,17,614 ఆదాయం సమకూరినట్లు ఇన్‌చార్జి డీఈవో జూశెట్టి కృష్ణ తెలిపారు. కొండకింద వ్రత మండపాల్లో 143 జంటలు సత్యదేవుని వ్రతాలు జరిపించారు.

మట్టపల్లిలో నృసింహుని కల్యాణం

మఠంపల్లి: రాష్ట్రంలో రెండో యాదగిరిగుట్టగా పేరుగాంచిన మట్టపల్లి శ్రీలక్ష్మీనృసింహుని క్షేత్రంలో స్వామివారి నిత్య కల్యాణాన్ని బుధవారం వేదపండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు నీరాజనమంత్రపుష్పాలతో మహానివేదన గావించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, చెన్నూరి విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, అర్చకులు, ఉద్యోగులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గోదావరిలో ఆర్డీఆర్ అస్థికలు నిమజ్జనం



అస్థికలను గోదావరిలో కలపడానికి పూజలు చేస్తున్న సర్వోత్తమ్‌రెడ్డి

తుంగతుర్తి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అస్థికలను బుధవారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలంలోని గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. ఆర్డీఆర్ కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డితో పాటు కుటుంబ సభ్యులు అర్చకుల వేదమంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో దామోదర్‌రెడ్డి సోదరులు గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణురెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పోతు భాస్కర్, దండుమైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పీఆర్టీయూ సోషల్ మీడియా కమిటీ రాష్ట్ర సభ్యుడిగా మహమ్మద్ ఫరీద్



మహమ్మద్ ఫరీద్

నల్లగొండటౌన్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): పీఆర్టీయూ సోషల్ మీడియా రాష్ట్ర కమిటీ సభ్యుడిగా శ్రీరాంపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ ఫరీద్‌ను నియమితులయ్యారు. నల్లగొండ పట్టణంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం బలోపేతానికి సోషల్‌మీడియా పరంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దామోదర్ రెడ్డి, బిక్షంగౌడ్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాలం నారాయణరెడ్డి, జానారెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయస్థాయి పోటీల్లో ముక్సిత్ ప్రతిభ



ముక్సిత్‌ను అభినందిస్తున్న కోచ్ యూనుస్ కమాల్

నల్లగొండ స్పోర్ట్స్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి తైక్వాండోలో పోటీల్లో నల్లగొండకు చెందిన అబ్దుల్ ముక్సిత్ కాంస్యపతకం గెలుపొందాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో నాగాలాండ్‌లోని చుముగోలో ప్రాంతంలో ఈ నెల 27వ తేదీన అండర్-14 నేషనల్స్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో నల్లగొండకు చెందిన అబ్దుల్ ముక్సిత్ ప్రతిభ చాటి కాంస్య పతకం అందుకున్నాడు. 32 కేటగిరిల్లో బుధవారం జరిగిన పోటీల్లో ప్రతిభకనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచాడు. జాతీయస్థాయిలో జరిగిన పోటీల్లో కాంస్యపతకం అందుకున్న ముక్సిత్‌ను నల్లగొండ జిల్లా తైక్వాండో కోచ్ మాస్టర్ ఎండీ యూనుస్ కమాల్, సీనియర్ క్రీడాకారుడు ఇంతియాజ్‌లు అభినందించారు.

నవంబరు 2వ తేదీ వరకు పత్తి కొనుగోలు నిలిపివేత

నార్కట్‌పల్లి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ నేపథ్యంలో ఈ నెల 29 నుంచి నవంబరు 2వ తేదీ వరకు నార్కట్‌పల్లి మండలంలోని వరలక్ష్మీ కాటన్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో పత్తి కొనుగోలును నిలిపివేస్తున్నట్లు చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి జానయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో తీసుకున్న నిర్ణయానికి రైతులు సహకరించాలని ఆయన కోరారు.

'పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి'

మర్రిగూడ, అక్టోబరు29(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ ప్రభావంతో కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల మండలవ్యాప్తంగా వరి, పత్తి పంటలు పాడై రైతులు తీవ్రంగా నష్టపోయారని మర్రిగూడ మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంత రాజుగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించి వారిని ఆదుకోవాలని కోరారు. మండలంలో నష్టపోయిన పంటలను అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని అన్నారు.

మొంథా తుఫాన్‌తో రైతులు విలవిల



తిప్పర్తి: సిలార్‌మియాగూడెంలో నేలపై పడిన వరిచేలు

తిప్పర్తి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాను కారణంగా తిప్పర్తి మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో రైతుల పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగింది. ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి రైతుల వరి చేలు పూర్తిగా అడ్డంగా నేలపై పడిపోయాయి. అదే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసిన రాశుల వద్ద పూర్తిగా వర్షపు నీరు చేరింది. వర్షం రోజుల తరబడి ఇలాగే కురిస్తే రైతులు పెద్దఎత్తున నష్టపోయే ప్రమాదం లేకపోలేదు. ఓవైపు పంట పైనా, ప్రస్తుతం ధాన్యం రాశులపై వర్షం కురవడంతో తమ పంటను తాము దక్కించుకోగలమా లేదా అనే ఆందోళనలో రైతులు ఉన్నారు. మండల పరిధిలోని జంగారెడ్డిగూడెం, కాశీవారిగూడెం, సిలార్‌మియాగూడెం, పజ్జూరు, మామిడాల, రామలింగాలగూడెం పలు గ్రామాల్లో వర్షానికి పలువురి రైతుల పంటలకు తీవ్రంగా నష్టం జరిగింది.



కనగల్ వాగు కత్వ మీదుగా వరద నీటి ప్రవాహం

కేతేపల్లి : మూసీ ఆయకట్టుతో పాటు మండల వ్యాప్తంగా బావులు, బోర్ల కింద వానాకాలం సాగు చేసిన వరి పైరు ప్రస్తుతం కోత దశలో ఉంది. కొంత మంది రైతులు ఇప్పటికే వరి కోతకోసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు, ఆయా గ్రామాల్లోని రోడ్ల వెంట ఆరబోశారు. గత కొద్ది రోజులుగా వాతావరణం తేమగా ఉండడం, అడపాదడపా కురుస్తున్న వర్షాలతో ధాన్యం ఆరడం లేదు. దీంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కాంటాలు సాగడం లేదు. ఇక కోతకు వచ్చిన వరి పంట పెద్ద ఎత్తున వర్షం ధాటికి నేలకొరిగింది.

మర్రిగూడ: పత్తిపంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. మండలంలోని సరంపేట గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీలో



కట్టంగూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

వరద నీరు రావడం వల్ల దీనికి తోడు అక్కడ డ్రైనేజీ లేకపోవడం వల్ల నీరు ఎటు వెళ్లిపోకుండా ఆ కాలనీ మొత్తం నీటితో నిండిపోయి ఇళ్లలోకి నీరు చేరింది. కాలనీవాసులు ఇంట్లోకి చేరిన నీరును డబ్బలతో, గిన్నెలతో బయటకి గుప్పారు. తానేదార్‌పల్లి గ్రామానికి చెందిన రాములు అనే వ్యక్తి చెందిన మట్టి ఇళ్లు వర్షానికి పూర్తిగా కూలింది. యరగండ్లపల్లి, దామర భీమనపల్లి, ఇందుర్తి మేటి చంద్రాపురం కొట్టాల గ్రామాల్లోని కుంటలకు చెరువులు నిండాయి.

కనగల్ : కనగల్ వాగుకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. వాగులోని రాతి ఆనకట్ట (కత్వ) మీదుగా దిగువకు వరద ప్రవహిస్తోంది. కత్వ వద్ద వరద ప్రవాహం తెల్లటి నురగతో చూపరులను కనువిందు చేస్తోంది. కత్వను ఎంపీడీవో వేదరక్షిత, ఎస్ఐ రాజీవ్‌రెడ్డి పరిశీలించారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు.

వరద నీటిలోకి ఎవ్వరూ వెళ్లకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. వర్షంతో పర్వతగిరి, కనగల్, బోయినపల్లి, పగిడిమర్రి, తదితర గ్రామాల్లోని ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో వరద చేరి ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి. పలు గ్రామాల్లో వరి పైర్లు నేలవాలాయి.

కట్టంగూరు : మండలంలోని పలు కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ పుష్పలత పరిశీలించారు. అదేవిధంగా కేజీబీవీ పాఠశాలను తనిఖీచేశారు. మండలంలోని పలు చెరువులు, కుంటలు నిండి అలుగుపోస్తున్నాయి. జాతీయరహదారి నుంచి ఎర్రసానిగూడెం వెళ్లే దారి మధ్యలో వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఎర్రసానిగూడెం ప్రజలు కట్టంగూరు మండల కేంద్రానికి వచ్చేందుకు సుమారు 3కి.మీలు ఎక్కువ దూరం ప్రయాణించాల్సిన వచ్చింది.

మునుగోడు : తుఫాన్ ప్రభావంతో మునుగోడు ప్రాంతంలో వర్షాలతో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రధానంగా చేతికొచ్చిన పంటలు నీటి పాలవుతుండటంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

నార్కట్‌పల్లి : అమ్మనబోలు-పొడిచేడు వద్ద ఉన్న మూసీ వాగులో సాయంత్రం నుంచే వరద ఉధృతి పెరిగింది. సాయంత్రం 6గంటల సమయానికి బ్రిడ్జికి కేవలం ఐదు అడుగుల దూరంలో వరద ఉధృతి ఉంది. ఇదిలా కొనసాగితే గురువారం ఉదయం నాటికి బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహించే అవకాశం ఉంది.జ అదేవిధంగా అమ్మనబోలు నుంచి రామాంజపురం వెళ్లే రోడ్డులో జాలకుంట నిండి వరద నీరు కల్వర్టుపై నుంచి ప్రవహిస్తోంది. రాత్రికి వరద ఉధృతి పెరిగితే రాకపోకలు నిలిచే అవకాశం ఉంది. నార్కట్‌పల్లి ఎస్ఐ దగ్గుల క్రాంతికుమార్ తన సిబ్బందితో మూసీ వాగులను పరిశీలించారు. వరద ఉధృతిని బట్టి రాకపోకలను నిలిపివేస్తామని చెప్పారు.



నార్కట్‌పల్లి: అమ్మనబోలు-రామాంజపురం వెళ్లే రోడ్డుపై ప్రవహిస్తున్న జాలకుంట వరద నీరు

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

● మాజీ ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండ, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చినా కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయన్నారు. ఇప్పటికి అనేక ఐకేపీ కేంద్రాలకు ధాన్యం వచ్చిన కొనుగోలు చేయడం లేదన్నారు. వర్షం నుంచి ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కూడా సరఫరా చేయలేని స్థితిలో అధికారులు ఉన్నారని విమర్శించారు. ప్రతీ బస్తాకు అదనంగా ఒక కిలో కాంటా వేసి రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించకుండా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. రైతులు తప్పనసరి పరిస్థితులల్లో క్వింటాళ్ల ధాన్యాన్ని రూ.1500కే అమ్ముకుంటున్నారన్నారు. కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. సన్నధాన్యానికి సంబంధించిన బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు.

ఐకేపీ కేంద్రాల పరిశీలన



ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శిస్తున్న తహసీల్దార్

నార్కట్‌పల్లి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ నేపథ్యంలో కురుస్తున్న వర్షాల కారణంగా ముందస్తు జాగ్రత్త చర్యల నిమిత్తం తహసీల్దార్ ఎల్. వెంకటేశ్వర్‌రావు మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం నిల్వలు వర్షానికి తడవకుండా ఉండేందుకు రైతులకు తగు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే వరద నీటిని చిన్నపాయల ద్వారా దారి మళ్లించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. మండలంలో తుఫాన్ ప్రభావం పెద్దగా ఏమీ లేదని, ప్రస్తుతానికి ఎలాంటి నష్టం జరగలేదన్నారు. ఆయన వెంట ఆర్ఐ తరుణ్‌కుమార్, దొడ్డి శివకుమార్ ఉన్నారు.

తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

నకిరేకల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరతో పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య డిమాండ్ చేశారు. మండలంలోని మంగళపల్లి గ్రామంలో కొనుగోలు కేంద్రం వద్ద తడిసిన ధాన్యాన్ని బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన ధాన్యం తుఫాన్ కారణంగా కొనుగోలు కేంద్రాల్లో తడిసిందని ప్రభుత్వం వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. తుఫాన్ దెబ్బకు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 30వేలు నష్టపరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వనజ, మర్రి బక్కయ్య, లక్ష్మణ్‌రావు, అంతటి వెంకటయ్య, ధర్మపురి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



వరదనీటిని పరిశీలిస్తున్న కమిషనర్ రంజిత్‌కుమార్

నకిరేకల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ వల్ల కురుస్తున్న వర్షాలకు నకిరేకల్ పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మునిసిపల్ కమిషనర్ రంజిత్‌కుమార్, కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ కోరారు. నకిరేకల్ మునిసిపాలిటీ పరిధిలోని సంతోష్‌నగర్, విద్యానగర్ కాలనీలో నిలిచిపోయిన వరద నీటిని బుధవారం వారు పరిశీలించి నీటిని మళ్లించారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని, మ్యాన్‌హోల్స్, డ్రైనేజీలను చూసుకుని నడవాలని తెలిపారు. పాత ఇళ్లు, గోడలు కూలిపోయే పరిస్థితిలో ఉన్న వాటి వివరాలు మునిసిపాలిటీలో సమర్పించాలని అన్నారు. వారి వెంట ఏఈ గౌతమ్, మునిసిపల్ సిబ్బంది ఉన్నారు.

బీసీ బాలుర హాస్టల్ పరిశీలన



ఉరుమడ్ల హాస్టల్‌లో వంటగదిని పరిశీలిస్తున్న ఎంపీడీవో జయలక్ష్మి, ఇన్‌చార్జి తహసీల్దార్ విజయ

చిట్యాలరూరల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉరుమడ్ల బీసీ బాలుర హాస్టల్‌ను బుధవారం ఎంపీడీవో ఎస్వీ జయలక్ష్మి, ఇన్‌చార్జి తహసీల్దార్ బి.విజయ పరిశీలించారు. ఈ సందర్భంగా కిచెన్, వంట సామగ్రి, వస్తువులను, వంటలు, విద్యార్థుల హాజరు, రికార్డులను పరిశీలించారు. పరిశుభ్రతను పాటిస్తూ వంట చేయాలని సూచించారు. విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని అందించాలని వార్డెన్ ప్రసాద్‌కు సూచించారు. విద్యార్థులతో మాట్లాడి సత్ఫలితాలను సాధించి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. వారి వెంట ఆర్ఐ షరీఫ్, పట్ల జనార్దన్, శ్రీను, స్వామి, సిబ్బంది ఉన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం వాయిదా

మర్రిగూడ, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): శివన్నగూడ రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను వాయిదా వేస్తున్నట్లు సొసైటీ చైర్మన్ బాల నరసింహ తెలిపారు. తుఫాన్ ప్రభావం వల్ల కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఈ నెల 29న బుధవారం శివన్నగూడ, ఖుదాబక్షపల్లి గ్రామాల్లో ఈ సంఘం ద్వారా ఏర్పాటు చేసిన రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం లేదన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్దకు తెచ్చిన ధాన్యం కురుస్తున్న వర్షాలకు తడిచే ప్రమాదం ఉందని, అందుకోసమే కొనుగోలు కేంద్రాల ప్రారంభాన్ని వాయిదా వేసినట్లు తెలిపారు. వర్షాలు తగ్గిన అనంతరం త్వరలో తిరిగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించాలి

నల్లగొండరూరల్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా ఈ నెల 31వ తేదీన ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని మగ్దూం భవనంలో బుధవారం నిర్వహించిన ఏఐటీయూసీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఏఐటీయూసీ కీలకపాత్ర పోషించిందని అన్నారు. సంఘాన్ని 1920 అక్టోబరు 31 ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఆనాటి నుంచి నేటి వరకు కార్మికులకు అనేక సంక్షేమ చట్టాలు, హక్కులు సాధించిన ఘనత ఉందని ఆయన కొనియాడారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సయ్యద్, కేఎస్‌రెడ్డి, సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పంటల మద్దతు ధరకు గ్యారంటీ చట్టం చేయాలి



మహాసభలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షురాలు కందాల ప్రమీల

శాలిగౌరారం, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు మద్దతు ధరకు గ్యారంటీ చట్టం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ కందాల ప్ర మీల, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరెపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శాలిగౌరారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో పార్టీ మండల కార్యదర్శి చలకాని మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ రైతు సంఘం మండల మహాసభకు వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. రైతులు కష్టపడి పండించిన పంటను చేతికొచ్చే సమయంలో ప్రకృతి వైపల్యం వ ల్ల, వర్షాలు వరుసగా కురవడం వల్ల వరి, పత్తి చేలు దెబ్బతిన్నాయన్నారు. పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా రూ.2 రుణమాఫీ వి డుదల చేయాలని, వ్యవసాయానికి ఆధునిక పరికరాలు సబ్సిడీ పైన రైతులకు ఇవ్వాలని తీర్మానం చేశారు. ఈ మహాసభలో సంఘం నాయకులు ఎర్ర రమేష్, కల్లూరి లింగయ్య, సిరిపంగి ఆంజనేయులు, కారింగుల వెంకన్న, తేలుకుంట్ల జగన్, మక్కబుచ్చి రాములు, ఎల్లంల వెంకటయ్య, మాదగోని నరసింహా, డెంకల లింగయ్య, గుండ్లపల్లి వెంకన్న, బట్ట అవనిజ, దాసరి దేవచిత్తం, నక్కల జ్యోతిబసు, బల్లెం వెంకటయ్య, భద్రయ్య పాల్గొన్నారు.

ప్రజలకు జాగ్రత్తలను వివరించాలి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎం

కట్టంగూరు, అక్టోబరు 29 (ఆంధ్ర జ్యోతి): తుఫాన్ వల్ల రోగాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివ రించాలని డీ ఎం హె చ్ వో పుట్ల శ్రీనివాస్ అన్నారు. కట్టంగూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డీఎంహెచ్‌వో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమయ పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో వేణుగోపాల్‌రెడ్డి, మండల వైద్యాధికారి శ్వేత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో నిత్య పూజలు చేయించాలి

శాలిగౌరారం, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలకేంద్రంలోని శివాలయంలో నిత్యపూజలు చేయించాలని శివాలయం కమిటీ మాజీ చైర్మన్ గుండా దుర్గయ్య కోరారు. నల్లగొండలోని ఎండోమెంట్ కార్యాలయంలో బుధవారం ఆయన వినతిపత్రం అందజేశారు. శివాలయ పూజారి రాంబాబు నెల రోజుల క్రితం ఎండోమెంట్ ఈవో వెంకటేశ్వర్లకు నిత్య పూజ చేస్తానని, పెద్దమనుషుల సమక్షంలో లెటర్ రాసి ఇచ్చాడని తెలిపారు. ఇప్పుడు నిత్య పూజ చేయడం లేదని దుర్గయ్య పేర్కొన్నారు. ప్రస్తుతం కార్తీక మాసం అయినందున శాలిగౌరారం గ్రామస్థులు, శివ భక్తులు శివాలయంలో పూజలు చేయడానికి పూజారి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయంలో పూజలు చేయని పూజారిపై మీద చర్యలు తీసుకోవాలని కోరారు. శివాలయంలో నిత్య పూజలు చేసేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిచో మరొకరిని పూజారిగా నియమించాలని కోరారు.

మాజీ మంత్రి హరీష్‌రావుకు సీపీఐ నేతల పరామర్శ



సత్యనారాయణరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

మునుగోడు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి, సిద్ధిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును ఆయన నివాసంలో సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం బుధవారం కలిసి పరామర్శించారు. రెండు రోజుల క్రితం హరీష్‌రావు తండ్రి సత్యనారాయణరావు మృతి చెందటంపై వారు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వెలిబుచ్చారు.

నరసింహారెడ్డికి విశ్వవిద్యాలయ పురస్కారం



పురస్కారం అందుకుంటున్న నరసింహారెడ్డి

చిట్యాల, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): చిట్యాలకు చెందిన ఏనుగు నరసింహారెడ్డి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నుంచి సాహితీ పురస్కారం అందుకున్నారు. ఆయన రచించిన తెలంగాణ రుబాయిలు గేయకవితకు 2023 సంవత్సరానికి ఈ పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని నాంపల్లిలో బుధవారం జరిగిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు వెలుదండ నిత్యానందరావు చేతుల మీదుగా ఆయన పురస్కారాన్ని అందుకున్నారు. నరసింహారెడ్డి ప్రస్తుతం తెలంగాణ భాష సాంస్కృతికశాఖ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన పురస్కారం అందుకోవడంపై చిట్యాలకు చెందిన ప్రమోద సాహితీ సభ్యులు కుకుడాల గోవర్ధన్, కందిమల్ల కృష్ణారెడ్డి, తాడూరి చంద్రం హర్షం ప్రకటించారు.

కులవివక్ష నిర్మూలనకు కృషి చేయాలి : సీడీపీవో



మునుగోడులో వివరాలు సేకరిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

మునుగోడు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): కులవివక్షతనిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఐసీడీఎస్ మునుగోడు సీడీపీవో లావణ్యకుమారి, ఏసీడీపీవో దేప వెంకటమ్మ అన్నారు. స్థానిక ప్రాజెక్ట్ పరిధిలోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ అధికారులు బుధవారం సందర్శించారు. గర్భిణులు, బాలింతలను కలిసి వారి ఆరోగ్యంతో పాటు స్థితిగతులు వంటి పలువివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా గ్రామాల వారీగా ఒక్కో ఇంట్లో ఉన్న పిల్లలలో బాలికల సంఖ్య ఎంత.. ? అని సమగ్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. శిశు విక్రయాలు, పిల్లలను అక్రమంగా దత్తత తీసుకోవడం వంటి చర్యలకు పాల్పడితే ఏస్థాయి వారైన చట్టప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వారి వెంట సూపర్‌వైజర్ ఎం. శిరీష, అంగన్‌వాడీ కేంద్రాల అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

రైతులు ఆగమాగం

(5వ పేజీ తరువాయి)

ఆరంభంలో వర్షాలు లేక పంట ఎదుగుదల లోపించగా, పెట్టుబడులు పెరిగిపోయాయి. తీరా చివరలో కురిసిన వర్షాలతో తక్కువ దిగుబడైనా వస్తుందని అనుకుంటున్న సమయంలో మొంథా తుఫాన్ పత్తి రైతులను చిత్తు చేసింది పత్తి తీత దశలో నాలుగురోజుల పాటు గాలితో కూడిన వర్షాలు కురుస్తుండడం, ముసురు పట్టడంతో పత్తి పూర్తిగా తడిచింది. సగానికిపైగా పత్తి తీతకు సైతం పనికిరాకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. ఎకరాకు 10 క్వింటాళ్లయినా దిగుబడి వస్తుందని భావించగా, వర్షంతో ఆ ఆశలు కూడా నీరుగారి, నిండామునిగారు. ఎకరాకు కనీసం రూ.20వేల వరకు నష్టపోయినట్లేనని పత్తి రైతులు వాపోతున్నారు. నాణ్యతలేదనే సాకుతో సీసీఐ కేంద్రాల్లో పత్తి కొనుగోలు చేయకపోతే మద్దతు ధరం రూ.8,110కు బదులు రూ.5500కు మించి విక్రయించలేని పరిస్థితి ఉంటుందని, అయినా కొనుగోలు చేసే నాథుడే ఉండడని, అప్పులపాలైనట్టేనని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం పరిహారం చెల్లించాలని, ధాన్యం కొనుగోలుచేసిన రీతిలో రాష్ట్ర ప్రభుత్వం పత్తి కొనుగోళ్లలో అండగా నిలవాలని పత్తి రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

(ఆంధ్రజ్యోతి, గుర్రంపోడు): గుర్రంపోడు మండలంలోని కొప్పోలు, చామలోనిబావి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. చామలోనిబావి కేంద్రంలో వరదనీరు ప్రవహిస్తుండటాన్ని పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు తగ్గే వరకు కోతలు చేపట్టవద్దని, పచ్చి ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావద్దని రైతులకు సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీఆర్డీవో శేఖర్‌రెడ్డి, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో విజయభాస్కర్, వ్యవసాయాధికారి మాధవరెడ్డి, ఏపీఎం యేశయ్య, పంచాయతీ కార్యదర్శి సతీష్, తదితరులు ఉన్నారు.



చీకటిగూడెంలో వర్షం ధాటికి నేలవాలిన వరి పైరు

పత్తి సాగుచేసి నిండామునిగాం



నేను 10ఎకరాల్లో పత్తి సాగుచేశా. ఇప్పటికే రూ.4లక్షలకు పెట్టుబడి వచ్చింది. ఈ వర్షాలకు ముందు 15 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. విక్రయించేందుకు వెళ్తే తేమ 20శాతం ఉందని సీసీఐ కొనుగోలు చేయలేదు. రెండో కాత పత్తి తీసే సమయానికి మూడురోజులుగా వర్షాలు కురుస్తుండటంతో పత్తి రంగుమారింది. కాయలు మొలకొస్తున్నాయి. గూడలు (పువ్వులు) మురిగిపోతున్నాయి. 25శాతం పత్తి కూడా చేతికందే పరిస్థితి లేదు. పత్తివేసి నిండామునిగాం. అప్పులపాలయ్యాం. ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారం ప్రకటించి ఆదుకోవాలి.

- మంగదుడ్ల బలరాం, పెర్కకొండారం, శాలిగౌరారం మండలం

ఆంధ్రజ్యోతి
***
ANDHRAJYOTHY
నల్లగొండ
5
గురువారం 30 అక్టోబరు 2025



ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	590 (312.0450)	1,94,845	1,94,845 20 గేట్లు ఎత్తివేత
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.60 (4.09)	20,786.41	20,786.41
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	171.192 (40.0706)	42,330	57,477 8 గేట్లు ఎత్తివేత

ప్రాజెక్టుల నీటిమట్టం

చికెన్ ధరలు | లైవ్ : రూ.149 | డ్రెస్ : రూ.230 | స్కిన్‌లెస్ : రూ.260

● వరద నీటిలో కొమ్మెపల్లి గిరిజన గురుకులం



గురుకులం నుంచి పోలీసుల సహాయంతో విద్యార్థులను తరలిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్, ఏఎస్పీ మౌనిక, పోలీసులు

- సకాలంలో స్పందించిన కలెక్టర్, ఎస్పీ
- పాఠశాల నుంచి క్షేమంగా విద్యార్థుల తరలింపు
- ఆరాతీసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

దేవరకొండ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): దేవరకొండ మండలం కొమ్మెపల్లి ఎస్టీ గురుకుల పాఠశాల జల దిగ్బంధంలో చిక్కుకుంది. కొమ్మెపల్లి గురుకుల పాఠశాల లోతట్టు ప్రాంతం, పొలాల మధ్యన ఉండటంతో పాఠశాల ఆవరణలోకి భారీగా వర్షపు నీరు వచ్చి చేరింది. గురుకులంలో ఆ సమయంలో 540మంది విద్యార్థులు ఉండగా, భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్రపవార్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఏఎస్పీ మౌనిక, ఆర్డీవో రమణారెడ్డి, పోలీస్, రెవెన్యూ అధికారులు వర్షంలో తడుస్తూనే పాఠశాల అక్కడికి చేరుకొని విద్యార్థులను వరద నీటి మధ్య నుంచే రోడ్డు దాటించారు. కాగా, విషయం తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈ ఘటనపై ఆరా తీశారు. ఆయనకు విషయాన్ని కలెక్టర్, ఎస్పీ వివరించగా, వారిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. వర్షాలు ఇలాగే ఉంటే ఈనెల 30న కూడా పాఠశాలలకు సెలవు ప్రకటించాలని కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు.

జనజీవనం అతలాకుతలం

మొంథా తుపాన్ ప్రభావంతో జనజీవనం అతలాకుతలమైంది. పలు ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. డిండి మండలం కందుకూరులో వాగు పొంగి పొర్లుతుండటంతో దేవరకొండ నుంచి కందుకూరు మీదుగా రాకపోకలు నిలిచిపోయాయి. కొండమల్లేపల్లి మండలం గౌరీకుంట తండాలో, దేవరకొండ పట్టణంలో భారీ వర్షానికి ఇళ్లలోకి నీరు చేరాయి. నాంపల్లి, డిండి మండలాలల్లో వర్షాలకు ఆర్టీసీ బస్సులను అధికారులు నిలిపివేశారు.

ఉమ్మడి జిల్లాలో వర్షం ఇలా..

మండలం	వర్షపాతం (మి.మీ)
అడ్డగూడూరు	180.8
మోత్కూరు	179.8
ఆత్మకూరు(ఎం)	179.3
తుంగతుర్తి	146.5
ఆలేరు	142.5
నాగారం	137.5
శాలిగౌరారం	128.3
తిరుమలగిరి	121.8
అర్వపల్లి	109.0
గుండాల	104.3
మద్దిరాల	96.0
సూర్యాపేట	94.0
మోటకొండూరు	92.8
దేవరకొండ	78.8
యాదగిరిగుట్ట	70.3
నకిరేకల్	53.5
మర్రిగూడ	53.5

సాగర్, మూసీ జలాశయాల

గేట్లు ఎత్తివేత

- సాగర్ 20గేట్లు, మూసీ 8గేట్లు
- శ్రీశైలం-హైదరాబాద్ రహదారిపై నిలిచిన రాకపోకలు

మెయిన్‌లో..



వేములపల్లి మండలం శెట్టిపాలెం శివారులో నేలవాలిన వరి పంట

శాలిగౌరారం మండలంలో నీటమునిగిన పత్తిచేను

తుఫాన్ దెబ్బకు రైతులు

ఆగమాగం

- కోత దశలో నేలవాలిన వరి
- రంగుమారుతున్న ధాన్యం గింజ
- 40శాతం మేర దిగుబడులు తగ్గే అవకాశం
- ముసురు, అధికవర్షంతో తడిచిముద్దవుతున్న పత్తి
- నల్లగా మారిన పింజ, మొలకలు వస్తున్న కాయలు
- అకాలవర్షంతో నిండామునిగిన పత్తి రైతులు
- ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని డిమాండ్



నల్లగొండ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): మొంథా తుపాన్ రైతులను ఆగమాగం చేసింది. ఉమ్మడి జిల్లాలో పంటలు చేతికొచ్చే సమయంలో మూడురోజుల పాటు తుఫాన్ ప్రభావంతో వరుస వర్షాలు, గాలుల ప్రభావంతో వరి, పత్తి పంటలు నేలపాలయ్యాయి. వరి కోతకు వచ్చిన సమయంలో గాలివాన విజృంభించడంతో పైర్లు నేలవాలి, గింజలు రాలడమేగాక పంటలు నీటమునిగాయి. పత్తి పరిస్థితి మరింత దయనీయంగా మారింది. సీజన్ ఆరంభంలో వర్షాలు లేక ఎదుగుదలేకపోవడంతో, రైతులకు పెట్టుబడులు పెరిగాయి. ఆ తరువాత వర్షాలు కురిసినా, ఆశించిన స్థాయిలో పైరు ఎదుగుదల లేక దిగుబడులు తగ్గాయి. తాజాగా, పండిన కొద్ది పత్తి తీత దశలో తుఫాన్ నిండాముంచింది. పత్తి పూర్తిగా తడిచి ముద్దవడంతో భారీగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది.

నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో కీలకమైన వరి, పత్తి పంటలకు వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారం అంచనావేసి ఆదుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో సాగైన సుమారు 10.50లక్షల ఎకరాల్లో వరికి మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టం వాటిల్లింది. ప్రధానంగా బోరుబావుల కింద వరి సాగుచేసిన రైతులు కొంతమేర ధాన్యాన్ని విక్రయించినప్పటికీ, ఇప్పుడిప్పుడే కోతకు వస్తున్న నాగార్జునసాగర్ ఆయకట్టుతో పాటు, మూసీ ఆయకట్టు, నాన్ ఆయకట్టు ప్రాంతాల్లోని వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. గాలితో కూడిన వాన కావడంతో వరిపైర్లు ఎక్కడిక్కడ నేలవాలి కంకులు నీళ్లలోమునిగి నానాయి. దీంతో సగం మేర దిగుబడి కోల్పోతున్నామని, మిగిలిన పంట కోతకు సైతం రెట్టింపు వ్యయం అవుతుందని రైతులు వాపోతున్నారు. 40 బస్తాల దిగుబడి వచ్చే చోట ఎకరాకు 30బస్తాలకు మించి దిగుబడి రాదని, పైగా వరికోత యంత్రాలకు రెట్టింపు ఖర్చువుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక గింజలు కూడా రంగుమారడం వంటి కారణాలతో మద్దతు ధర దక్కదని, ఈ పరిస్థితుల్లో సగానికి పైగా నష్టపోవాల్సి వస్తుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

అగమ్యగోచరంగా పత్తి రైతుల పరిస్థితి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పత్తి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో సుమారు 6.05లక్షల ఎకరాల్లో పత్తి సాగవగా, సీజన్ ఆరంభం నుంచే పత్తి రైతులను ఈసారి కష్టాలు వెంటాడుతూ వచ్చాయి. సీజన్

మిగతా 8వ పేజీలో...

ఏడెకరాల వరి పైరు నేలవాలింది



నేను ఏడెకరాల్లో వరి సాగుచేశా. పైరు గింజపోసుకొని కోతకు వచ్చింది. ఇప్పటికే రూ.3.15లక్షల పెట్టుబడి పెట్టా. ఎకరాకు 40బస్తాల వరకు దిగుబడి వస్తుందని, కష్టాలు తీరుతాయని అనుకున్న సందర్భంలో వర్షం నిండా ముంచింది. ఏడెకరాల పైరంతా గాలివానకు నీటమునిగింది. ఇప్పుడు ఎకరాకు 10 నుంచి 12 బస్తాలకు మించి దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. పెట్టుబడులకు వడ్డీలు కూడా వచ్చే వెళ్లేలా లేవు. ఏంచేయాలో దిక్కుతోచడం లేదు.

- గుడుగుంట్ల రాజు, వేములపల్లి

పత్తి చేతికొచ్చే పరిస్థితి లేదు



నేను రెండెకరాల్లో పత్తి సాగుచేశా. గత ఏడాది 12 క్వింటాళ్ల చొప్పున దిగుబడి వస్తే, ఈసారి 4క్వింటాళ్లకు మించి వచ్చే పరిస్థితి లేదు. పైగా వర్షాలతో పంటకు తీవ్రనష్టం వాటిల్లింది. తుపాన్ తీవ్రంగా నష్టపరిచింది. పత్తి తీత సమయానికి పూర్తిగా తడిచింది. చెట్టుమీదనే పత్తి రంగుమారే పరిస్థితి ఏర్పడింది. ధర కూడా పూర్తిగా పడిపోయింది. మేం తీవ్రంగా నష్టపోయాం. ప్రభుత్వమే ఆదుకోవాలి.

- బొడ్డుశంకరయ్య, చొల్లేడు, మునుగోడు మండలం

● రైల్వే ప్రయాణికుల ఇక్కట్లు



మిర్యాలగూడ టౌన్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేసిన మొంథా తుపాన్ రైల్వే ప్రయాణికులపై ప్రభావం చూపుతోంది. భారీ వర్షాలు, వరదల కారణంగా పలు రైళ్లు రద్దు కావడం, దారి మళ్లించడంతో ఆయా రూట్లలో వెళ్లాల్సిన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఇరు రాష్ట్రాల మీదుగా వెళ్లాల్సిన ప్రయాణికులు ముందస్తుగా టికెట్లు రిజర్వేషన్ చేయించుకున్నారు. అయితే మంగళ, బుధ, గురువారాల్లో ఆయా రూట్లలో ప్రయాణించే పలు రైళ్లను రైల్వేశాఖ రద్దు చేసింది. జిల్లా మీదుగా వెళ్లే ఫలక్‌నుమా (ట్రైన్ నెంబర్ 12703) ఎక్స్‌ప్రెస్ రైలును మరో మార్గం మీదుగా మళ్లించినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా జన్మభూమి ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెంబర్ 12806), ఫలక్‌నుమా(ట్రైన్ నెంబర్ 12704), విశాఖ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెంబర్ 17016) రైళ్లను బుధవారానికి రద్దు చేశామని, పరిస్థితిని బట్టి ఆయా రైళ్లను పునరుద్ధరిస్తామని రైల్వేశాఖ ఉన్నతాధికారులు తెలిపారు.

నిశీధిలో విషాదాలు



అతివేగం, నిద్రమత్తు, అజాగ్రత్త.. ఉమ్మడి జిల్లాలోని జాతీయ రహదారులపై ప్రమాదాలకు కారణాలుగా నిలుస్తున్నాయి. నిత్యం 70వేల వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే హైదరాబాద్-విజయవాడ రహదారిపై అర్ధరాత్రి, తెల్లవారుజామున అత్యధికంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఓవర్ టేక్ చేసే సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యానికి ప్రాణాలు పోతున్నాయి. జాతీయ రహదారిపై చౌటుప్పల్, చిట్యాల, నార్కట్‌పల్లి, కేతేపల్లి, మునగాల పరిధిలో ఈ ఏడాది ఇప్పటి వరకు 195 ప్రమాదాలు జరగ్గా, 87 మంది మృతి చెందారు. 186 మంది క్షతగాత్రులయ్యారు. చౌటుప్పల్ మండలంలో అత్యధికంగా 119 ప్రమాదాలు జరిగాయి. జాతీయ రహదారిపై అతివేగం, నిర్లక్ష్యంతోపాటు రాత్రివేళల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అయితే హైవేపై పోలీస్ పెట్రోలింగ్ నామమాత్రంగా ఉంటోందనే విమర్శలు ఉన్నాయి.

6

పటేల్ జయంతి సందర్భంగా యూనిటీ మార్చ్

ఎంపీ, రాజ్యసభ సభ్యుడు కేసరిదేవ్‌సిన్హ జాల



యూనిటీ మార్చ్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్డీవో అశోక్‌రెడ్డి, అదనపు ఎస్పీ రమేష్, తదితరులు

నల్లగొండ (కలెక్టరేట్), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని ప్రజల్లో జాతీయ సమైక్యత, దేశభక్తిని పెంపొందించేందుకు యూనిటీ మార్చ్‌ను నిర్వహించనున్నట్లు ఎంపీ, రాజ్యసభ సభ్యుడు కేసరిదేవ్‌సిన్హ జాల తెలిపారు. యూనిటీ మార్చ్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జిగా నియమితులైన ఆయన, బుధవారం అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. కేంద్ర యువజన, క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో మైభారత్, ఎన్ఎస్ఎస్ సహకారంతో సర్దార్ 150 యూనిటీ మార్చ్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, దేశభక్తిని పెంపొందించడం, ప్రత్యేకించి జాతిని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర కీలకమన్నారు. జాతి నిర్మాణంలో యువతను ప్రోత్సహించడం ద్వారా 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈనెల 31 నుంచి నవంబరు 25 వరకు విడతలవారీగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యూనిటీ మార్చ్ నిర్వహణకు జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన అధికారులతో కోర్ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారులు, జిల్లా యువజన సర్వీస్ అధికారి, ఇతర అధికారులు, ప్రతినిధులతో కో-ఆర్డినేషన్ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమాలపై ప్రతీ వారం జాతీయ స్థాయి కోర్ కమిటీ సమీక్ష నిర్వహిస్తుందన్నారు. యూనిటీ మార్చ్‌లో భాగంగా జిల్లా స్థాయిలో మూడు రోజులు పాదయాత్ర ఉంటుందని, ప్రతీ పాదయాత్ర 8 నుంచి 10 కిలోమీటర్లు ఉండేలా చూడాలన్నారు. ఈ పాదయాత్రలో కనీసంగా 500 మంది యువత, విద్యార్థులు పాల్గొనేలా అధికారులు చొరవ చూపాలన్నారు. వల్లభాయ్ పటేల్ జీవిత విశేషాలను ప్రజలకు, యువతకు తెలియజేసేలా కార్యక్రమాలు నిర్వహించాలని, వైద్య శిబిరాలు, యోగా క్యాంపులు, ఎగ్జిబిషన్లు, వర్క్‌షాప్‌లు నిర్వహించాలన్నారు. కళాశాల, పాఠశాల విద్యార్థులకు డిబేట్, ఇతర పోటీలు నిర్వహించాలని, వీధి నాటకాలు, స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అందుకుగాను జిల్లా వారీగా రూట్ మ్యాప్‌ను రూపొందించాలన్నారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో నవంబరు 12, 13 తేదీల్లో పాదయాత్ర నిర్వహించాలని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం విలేకరులతో ఆర్డీవో వై.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ యూనిట్ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కలెక్టర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, డీపీఆర్‌వో వెంకటేశ్వర్లు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎండి.అక్బర్‌అలీ, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, మెప్మా పీడీ శ్రీనివాస్, డీఈవో భిక్షపతి, మైభారత్ ప్రతినిధి కృష్ణ, సామాజిక కార్యకర్త సురేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

సీజేపై దాడికి నిరసనగా 1న మహా ప్రదర్శన



నల్లగొండలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

● ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

నల్లగొండ టౌన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడికి నిరసనగా నవంబరు 1న హైదరాబాద్‌లో మహా ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగాన్ని గౌరవించని వారు, చట్టాలకు విలువ ఇవ్వని వారు దేశద్రోహులేనని అన్నారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్, దళితుడైన జస్టిస్ గవాయ్‌పై దాడి జరిగి మూడు వారాలైనా ఢిల్లీ పోలీసులు మౌనంగా ఉన్నారని, కేసు పెట్టలేదని, న్యాయవ్యవస్థ సుమోటోగా తీసుకోలేదని, మానవ హక్కుల కమిషన్ స్పందించలేదంటే దేశంలో దళితులకు ఇప్పటికీ రక్షణ లేదనే విషయం స్పష్టమవుతోందన్నారు. ధర్మం, విశ్వాసాల ముసుగులో రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా, చట్టాలకు విలువ ఇవ్వకుండా దాడులు చేస్తామంటే దేశభక్తులు ఎలా అవుతారని ప్రశ్నించారు. దళితుల ఆత్మగౌరావాన్ని కాపాడేందుకు, న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టేందుకు, రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు నవంబరు 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడా జరగని విధంగా హైదరాబాద్‌లో నిరసన ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ ర్యాలీకి కుల, మత, రాజకీయాలకతీతంగా ప్రతీ ఒక్కరు కదిలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్‌మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం, ఉద్యోగ సంఘం నాయకులు మల్లేపాక వెంకన్న, మేడి శంకర్, కొమిరే స్వామి, కూరపాటి కమలమ్మ, పోలే యాదయ్య, పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

(ఆంధ్రజ్యోతి, శాలిగౌరారం): మొంథా తుఫాన్ ప్రభావంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పంటలను నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. బుధవారం రాత్రి శాలిగౌరారంలో విలేకరులతో మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యానికి చేతికి వచ్చిన పంటలు నేలపాలవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట బోడ సునీల్, మాచర్ల ప్రతాప్, అంబేడ్కర్, బట్ట శ్రీనివాస్, బాకీ వెంకన్న ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా నేత పుణ్యవతి

డ్రగ్స్‌ను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం

● ఐద్వా కేంద్ర నేత పుణ్యవతి

నల్లగొండ రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఐద్వా కేంద్ర నేత పుణ్యవతి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ భవన్‌లో నిర్వహించిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సెమినార్‌లో ఆమె మాట్లాడారు. మాదక ద్రవ్యాల ప్రభావం మహిళలు, సమాజంపై ఆందోళనకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతీ గల్లీలో బెల్ట్ షాపులు పెరిగి మద్యం ఏరులై పారుతోందన్నారు. తాగునీరు దొరకడం కష్టమతుండే మోగానీ మద్యం మాత్రం సులువుగా లభిస్తోందన్నారు. కల్తీ మద్యంతో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని, డ్రగ్స్‌ను అరికట్టడంలో పోలీసులు, నిఘా సంస్థలు వైఫల్యం చెందాయన్నారు. ఇతర దేశాల నుంచి కూడా పెద్ద మొత్తంలో అక్రమంగా మత్తు పదార్థాలు దిగుమతి అవుతున్నాయని, దీన్ని అరికట్టడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. డ్రగ్స్ గంజాయి, తదితర మత్తు పదార్థాల కారణంగా చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో విచ్చలవిడిగా అశ్లీలత వ్యాప్తి చెంది యువతను దారితప్పుతోందని, వీటిని అరికట్టేందుకు సమాజం బలమైన ఉద్యమాలతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా గ్రామీణ స్థాయి నుంచి ఐద్వా ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తూ మహిళలను చైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు. సెమినార్‌లో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి, అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, తుమ్మల పద్మ, ఎండి.సుల్తానా, పాతూరి గోవర్ధన్, పాల్గొన్నారు.

విద్యార్థులకు బకాయిలు చెల్లించాలి

ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చత్రపతి చౌహాన్



ఉరితాళ్లతో నిరసన తెలుపుతున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

నల్లగొండ టౌన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చత్రపతి చౌహాన్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో ఉరితాళ్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న రూ.8,500 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. అధికారంలోకి వస్తే విద్యారంగ, నిరుద్యోగ సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి, గ్యారెంటీల గారెడీతో అధికారం దక్కించుకొని రెండేళ్లయినా పట్టించుకోవడం లేదన్నారు. ఫీజు బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రైవేట్ డిగ్రీ, వృత్తి విద్య కళాశాలలకు రెండుసార్లు తాళాలు వేసిన దుస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర యూనివర్సిటీల కోకన్వీనర్ మౌనేశ్వర్ చారి, ఎంజీయూ అధ్యక్ష, కార్యదర్శులు హనుమాన్‌చారి, మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్, సతీష్, సంపత్, శంకర్, సూర్య, విజయ్, సాయి, నరసింహ, శివ చరణ్, శివ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం..అతలాకుతలం

- మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్లలో దంచికొట్టిన వాన
- నేలకొరిగిన వరి
- పొంగిపొర్లుతున్న వాగులు

మిర్యాలగూడ టౌన్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ ప్రభావంతో మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్‌లో మంగళవారం అర్ధరాత్రి నుంచి ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. దీంతో మిర్యాలగూడ పట్టణంలోని కాలనీలు జలమయమయ్యాయి. బుధవారం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. పట్టణ సమీపంలోని టీక్యాతండాసమీపంలో అత్యధికం గా 18.3 మిల్లీమీటర్ల వర్షం పడినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

● మిర్యాలగూడ రూరల్/ దామరచర్ల : మండలంలోని 46 గ్రామపంచాయతీల పరిధిలో వరి చేతికొచ్చే సమయంలో వర్షం తాకిడి 65 శాతం పంట పొలాలు నేలమట్టమయ్యాయి. దామరచర్ల, నర్సాపురం, తాళ్లవీరప్పగూడెం, కల్లెపల్లి, తిమ్మాపురం, కొండ్రపోల్, వాచ్యాతండాతోపాటు పలు గ్రామాల్లో చేతికొచ్చే దశలో సుమారు 500 ఎకరాల్లో వరి పంట నేలవాలింది. వర్షానికి తోడు వీచిన గాలులతో పంట నేలవాలినట్లు రైతులు తెలిపారు. మరో పదిరోజుల్లో కోతలకు వచ్చే దశలో వరి వాలిపోవడంతో రైతులు దిగుబడి తగ్గుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

● హాలియా :హాలియా పట్టణ పరిధిలో 3వ వార్డులోని



హాలియా: బ్రిడ్జిపై నుంచి వరద పోతున్న అనుముల వాగు

మదారిగూడెం రోడ్డుపై పెద్ద వృక్షం కూలిపోయింది. విషయం తెలిసిన వెంటనే హాలియా మునిసిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి స్పందించి సిబ్బందితో వృక్షాన్ని తొలగించి రవాణా సౌక ర్యం పునరుద్ధరించారు. అలాగే శిథిలావస్థ గృహాలు గుర్తించడానికి వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లకు పలు సూచనలు తెలిపారు. ప్రజలు ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే వెంటనే మునిసిపల్ కార్యాలయానికి లేదా 9154785939కి సమాచారం ఇవ్వాలని కోరారు వర్షాల కారణంగా అనుముల వాగు బ్రిడ్జిపై వరద ఉధృతి పెరుగుతుండడంతో హాలియా సీఐ సతీష్‌రెడ్డి, ఎస్.ఐ సాయిప్రశాంత్ రాకపోకలను బంద్ చేయించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయించారు.

● మాడ్గులపల్లి : మండలంలోని వాగులు, చెక్‌డ్యామ్ పొంగిపొర్లి అలుగుపోస్తున్నాయి.పాములపాడు, కల్వలపాలెం, బొమ్మకల్, చిరుమర్తి, ఆగామోత్కూర్, కన్నెకల్, మాడుగులపల్లి, ధర్మాపురం, చెర్వుపల్లి గోపాలపురం, కుక్కడం గ్రామాల్లో సుమారు 700 ఎకరాలకు పైగా పంట నేలకొరిగింది. రైతులు ప్రభుత్వం నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

● నిడమనూరు : మండలంలో దాదాపుగా అన్ని గ్రామాల్లో పొలాలు నేలవాలాయి. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి. వరదకు కొంత ధాన్యం కూడా కొట్టుకుపోయిందని, పత్తి కూడా పూర్తిగా తడవడంతో పనికి రాకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు నానాతంటాలు పడుతున్నారు. మండలంలోని అన్ని చెరువులు జలకళను సంతరించుకున్నాయి. ఊట్కూరులో డైవర్షన్ రోడ్డు కొట్టుకుపోవడంతో వివిధ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నల్లగొండ ప్రధాన రహదారి మీదుగా ప్రయాణం చేయాల్సి వస్తుంది.

● నాగార్జునసాగర్ నాగార్జునసాగర్‌లో కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. 10 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు సీడబ్ల్యూసీ అధికారులు తెలిపారు.

● దేవరకొండ : దేవరకొండ డివిజన్ పరిధిలోని పెండ్లిపాకల, డిండి, కొండభీమనపల్లి ప్రాజెక్టులతోపాటు తాటికోలు ఉప్పువాగు, మైనంపల్లి, గొట్టిముక్కల వాగులు పొంగి పొర్లుతున్నాయి. డివిజన్ పరిధిలో అత్యధికంగా చందంపేట మండలంలో 177.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. డిండి మండలంలో 138 మిల్లీమీటర్లు, దేవరకొండ మండలంలో 110 మిల్లీమీటర్లు, కొండమల్లేపల్లిలో 109 మిల్లీమీటర్లు, పీఏపల్లి మండలంలో 150 మిల్లీమీటర్లు వర్షాపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. డివిజన్‌లో 1.70 లక్షల ఎకరాల వరకు రైతులు పత్తిపంటను సాగు చేశారు. పత్తి తీసే సమయానికి వర్షాలు కురువడంతో పత్తిచేలలోకి వర్షపునీరు చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పీఏపల్లి, డిండి, చందంపేట, దేవరకొండ మండలాలలో వరి, పత్తి, దొండతోటలకు నష్టం జరిగిందని పంట నష్టంపై అంచనా వేస్తున్నట్లు దేవరకొండ ఏడీఏ శ్రీలక్ష్మీ తెలిపారు.

కోర్టు ఆవరణలోకి చేరిన వర్షపునీరు

దేవరకొండ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలోకి భారీగా వర్షపునీరు చేరింది. దీంతో జడ్జి, న్యాయవాదులు, పోలీసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షం రావడంతో కోర్టు ప్రాంగణంలోకి వర్షపునీరు చేరడంతో న్యాయవాదులు కోర్టుకు వచ్చే కక్షిదారులు, పోలీసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

పొంగిపొర్లుతున్న వాగులు

డిండి, పెండ్లిపాకల, భీమనపల్లి ప్రాజెక్టులు వర్షపునీటితో నిండాయి. డిండి ప్రాజెక్టు పొంగిపొర్లుతుంది. డివిజన్‌లోని పెండ్లిపాకల ప్రాజెక్టులోకి భారీ వరదనీరు చేరడంతో నిండిపోయింది. ప్రాజెక్టు దిగువన ఉన్న సంగ్యాతండా ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు ఆర్డీవో రమణారెడ్డి తెలిపారు. తండావాసులను పెండ్లిపాకల రైతువేదికలో పునరావాసం కల్పించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. దేవరకొండ-కొండమల్లేపల్లి మార్గంమధ్యలో ఉన్న ఉప్పువాగు, తాటికోలు వాగు, గొట్టి ముక్కల, మైనంపల్లి వాగులు పొంగిపొర్లుతున్నాయి. దేవరకొండ పట్టణంలోని 3వ వార్డు లోతట్టు ప్రాంతంలో ఉండడంతో ఇళ్లలోకి భారీగా వర్షపునీరు చేరింది. దీంతో అప్రమత్తమైన మున్సిపల్ కమిషనర్ సుదర్శన్, సీఐ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు, సిబ్బంది ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వర్షపునీరు భారీగా చేరడంతో జేసీబీతో నీటిని బెల్లవారికుంటలోకి తరలేలా ఏర్పాట్లు చేశారు.

● గుర్రంపోడు మండలంలోని పలు గ్రామాల్లో కుంటలు, చెరువులు అలుగులు పోస్తుండడంతో వరి పంటలు నీట ము నిగాయి. పత్తి తీతలు నిలిచిపోగా పత్తి తడిసిపోయింది. మం డల కేంద్రంలో డ్రైనేజీలులేక నాంపల్లి రోడ్డులో ఇళ్లలోకి నీరు చేరింది. నేలకొరిగిన వరిని కోయడానికి చేను కోత మిషన్‌లు వాడాల్సి రావడంతో తమకు భారంగా మారుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు.

● పెద్దఅడిశర్లపల్లి : ఉమ్మడి పీఏపల్లి, గుడిపల్లి మండలాలలో గత రాత్రి నుంచి ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో 124.40 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. విద్యుత్ తీగపై చెట్లు విరిగిపడడంతో 24 గంటలుగా పూర్తిగా వి ద్యుత్ నిలిచిపోయింది. ఘమండలకేంద్రంలో గంగమ్మగుడి వద్ద మోకాలతోతు నీరు ప్రవహించడంతో పీఏపల్లి- అంగడిపేట గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అజ్మపురం గ్రామానికి చెందిన కంబాలపల్లి వెంకటయ్యకు చెందిన 10 గొర్రెలు, రెండు గొర్రె పిల్లలు చనిపోయాయి. దుగ్యాల గ్రామ పరిధిలో ని పెండ్లిపాకల రిజర్వాయర్‌కు వెళ్లే మేజర్ కాల్వ పాక్షికంగా కుంగిపోవడంతో చుట్టు పక్కల ప్రజలు భయందోళనకు గురయారు. పోతిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో డిస్ట్రిబ్యూటరీ 7-బీ కెనాల్ ఉప్పొంగి కాల్వ తెగిపోవడంతో గ్రామంలోని ఇళ్లకు నీ ళ్లు చేరాయి. కాల్వ తెగిపోవడంతో తాళ్ల వెంకటయ్యకు చెందిన 5 ఎకరాల్లో వరిచేను పత్తిచేను నీటిలో కొట్టుకపోయింది. గుడిపల్లి మండలం ఘనపురం- పోల్కంపల్లి గ్రామాల మధ్య గల రోడ్డుపై వర్షపు నీళ్లు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పోతిరెడ్డిపల్లి గ్రామంలోని ఇళ్లలోకి నీళ్లు చేరడంతో శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న 10కు టుంబాలను తహసీల్దార్ జయశ్రీ పునరావాస కేంద్రాలకు తరలించారు.



కొండమల్లేపల్లి : గౌరికుంట తండాలో నీట మునిగిన ఇళ్లు

● కొండమల్లేపల్లి : మండల కేంద్రం, మండలంలోని గ్రామాల్లో వాగులు, కుంటలు చెరువులు నిండి అలుగు పారుతున్నాయి.కోల్‌ముంతలపహాడ్, రామునిగుండ్లతండా, చెన్నా రం,



పీఏపల్లి : అజ్మపురంలో మృతి చెందిన గొర్రెలు

వివిధ గ్రామాలకు రాకపోకలకుతీవ్ర అంతరాయం ఏర్పడింది. అంతేకాకుండా మండల కేంద్రంలో పచ్చర్ల బావికుంట అలుగుపాయడంతో కొండమల్లేపల్లి నుంచి నల్లగొండకు వెళ్లే ప్రధాన రహదారి పై వర్షపు నీరు ప్రవహించడంతో రోడ్డు మొత్తం జలమయం కావడంతో ఆ రోడ్డు మార్గాన ప్రయాణించే వాహనదారులు ఇబ్బందలు పడ్డారు. దీంతో కొండమల్లేపల్లి సీఐ నవీన్‌కుమాంర్, ఎస్ఐ అజ్మీరా రమేష్, తహసీల్దార్ నరేందర్ రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ తొలగించి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా నల్లగొండ రోడ్డులోని నల్లకుంట కింది భాగంలో ఉన్న కాలనీలు మొత్తం జలమయ మై ఇళ్లలోకి నీరు చేరడంతో ఆ కాలనీవాసులు ఇబ్బంది పడ్డారు. అధికారులు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కాలనీలో ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారును కాలనీవాసులు వేడుకుంటున్నారు.

గౌరికుంటతండా జలమయం

గౌరికుంటతండాలో దాదాపు 20 నుంచి 30 ఇళ్ల వరకు జలమయమయ్యాయి. దీంతో ఇళ్లలో నీరు చేరడంతో నిత్యావసర వస్తువులు వంట సామగ్రి తడిసిపోయాయని, విష కీటకాలతో ప్రమాదం పొంచి ఉందని తండావాసులు బిక్కుబిక్కుమంటున్నారు.

పెండ్లి పాకల చెరువు పరిశీలన

పెండ్లిపాకల చెరువును ఆర్డీవో రమణారెడ్డి పరిశీలించారు. జలాశయానికి ఉధృతంగా నీటి ప్రవాహం రావడంతో దాదాపు చెరువు పూర్తిస్థాయిలో నిండి కట్ట తెగే పరిస్థితి నెలకొందనే ముందస్తు జాగ్రత్తతో చెరువు కింద ఉన్న వీల్య తండావాసులనుపెండ్లిపాకల గ్రామంలోని రైతు వేదికలో, సింఖ్య తండా వాసులకు వర్ధమాని గూడెం గ్రామపంచాయతీలో పునరావాసం కల్పించాలని ఆర్డీవో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ నరేందర్, డిప్యూటీ తాహసీల్దార్ ప్రశాంత్, డీఈ రమేష్, ఆర్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

●చందంపేట : మండలంలోని బుధవారం భారీ వర్షం కురిసింది. మండలంలోని చిత్రియాల, పొగిళ్ల, పోలేపల్లి, ముడుదండ్ల, చందంపేట గ్రామాల్లో చెరువులు, కుంటలు నిండి అలుగుపోశాయి. ప్రధాన రోడ్లపై వరదనీరు పారుతుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి.

● చింతపల్లి : మండలంలోని ప్రధానంగా విస్తరంగా కురుస్తున్న వర్షానికి ప్రజలు సొంత పని నిమిత్తం ఇంట్లో నుంచి బయటకు రాలేదు.. వాతావరణ శాఖ అధికారులు మాత్రం మరో రెండు రోజులు వరకు నిరంతరాయంగా వర్షాలు కురుస్తాయని సూచించడంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేవు.

తిరుమలగిరి(సాగర్) : మండలంలోని వాగులు, వంకలు పొంగి పొర్లాయి. వర్షానికి అల్వాల ఎక్స్‌రోడ్డు నుంచి రాజవరంకు వెళ్లే రహదారిపై, మండల కేంద్రానికి సమీపంలో బర్లబందం, బడాయిగడ్డ బందాలపై వరద నీరు పెద్ద ఎత్తున ప్రవహించింది. దీని వల్ల బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు రాకపోకలు స్తంభించిపోయాయి. వాహనదారులు మెయిన్ రోడ్డుపై ప్రవహిస్తున్న ప్రాంతాల గుండా ప్రయాణించకుండా పోలీసులు రక్షణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎస్ఐ వీరశేఖర్ వరద ఉధృతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. చిలకాపురం అలుగు వద్ద రోడ్డుపై వరద నీరు ప్రవహించింది. కృష్ణపట్టె ప్రాంతంలోని మూలతండాకు వెళ్లే మట్టి రోడ్డు వరద నీటితో ధ్వంసం కావడంతో రాకపోకలు నిలిచిపోయాయి.



తిరుమలగిరి (సాగర్): చింతలపాలెంలో నేలవాలిన పంట పొలాలు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

దేవరకొండ: వర్షాలు కురుస్తున్నందున వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. అత్యవసరం ఉంటేనే ఇళ్ల నుంచి బయటకు రావాలన్నారు. ఆర్డీవో కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి అన్ని సహాయక చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఎస్పీ శరత్‌చంద్రపవార్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఏఎస్పీ మౌనిక, డీఆర్డీవో పీడీ శేఖర్‌రెడ్డి, ఆర్డీవో రమణారెడ్డి, సీఐ వెంకటరెడ్డి, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంఈవో మాతృనాయక్‌తోపాటు వివిధ శాఖల అధికారులు, పోలీసులు ఉన్నారు.

ఎంపీడీవోల బాధ్యతల స్వీకరణ



హిమబిందు

నిడమనూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): నిడమనూరు ఎంపీడీవోగా హిమబిందు నియమితులయ్యారు. దీంతో బుధవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంపీడీవోగా పనిచేసిన గుర్రం వెంకటేశం పదవీ విరమణ చేయడంతో సూపరింటెండెంట్‌గా ఉన్న బోనగిరి రమేష్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా వ్యవహరించారు. ఉపాధ్యాయురాలిగా ఉన్న హిమబిందు గ్రూప్-1 లో ఎంపీడీవో ఉద్యోగానికి ఎంపికై నిడమనూరు ఎంపీడీవోగా నియామకం కావడంతో విధుల్లో చేరారు. కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

కొండమల్లేపల్లి ఎంపీడీవోగా స్వర్ణలత



బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో స్వర్ణలతను సన్మానిస్తున్న సిబ్బంది

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి ఎంపీడీవోగా స్వర్ణలత బుధవారం బాధ్యత లు స్వీకరించారు ఇటీవల గ్రూప్-1లో ఉద్యోగం సాధించి తన తొలి పోస్టింగ్‌ను ఇక్కడ పొందారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఇదిలా రెండు నెలల క్రితం కొండమల్లేపల్లి ఎంపీడీవోగా బాలరాజురెడ్డి పదవీ విరమణ పొందగా ఎంపీవోగా ఉన్న సుధీర్‌కమార్ ఇన్‌చార్జిగా కొనసాగారు. మండలంలో సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తాజాగా పంపిడివోగా బాధ్యతలు స్వీకరించి ఇన స్వర్ణలత పేర్కొన్నారు.

నిడమనూరు డిప్యూటీ తహసీల్దార్ గా హరిచంద్రప్రసాద్

నిడమనూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): నిడమనూరు డిప్యూటీ తహసీల్దార్‌గా హరిచంద్రప్రసాద్ నియమితులయ్యారు. దీంతో బుధవారం ఆయన బాధ్యత లు స్వీకరించారు. సూర్యాపేట ఆర్డీవో కార్యాలయంలో డీటీగా పనిచేస్తున్న ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు.

రైతులను ఆదుకోవాలి

వేములపల్లి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని వేములపల్లి శివారులో నేలవాలిన పంట పొలాలను రైతులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. వ్యవసాయాధికారులు మండల వ్యాప్తంగా సర్వే చేసి ఎకరాకు రూ.35వేల నష్ట పరిహారాన్ని అందించాలన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

దామరచర్ల, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి):మొంథా తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటకు ప్రభుత్వాలు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి మాలోతు వినోద్‌నాయక్‌నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తుఫాను కారణంగా దెబ్బతినడతో రైతులు భారీగా నష్టపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. పెట్టిన వేలాది రూపాయల పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేల పరిహారం అందించి ఆదుకోవాలని లేనట్లయితే రైతులను సమీకరించి ఆందోళనలు చేస్తామన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాం



:నాట్కో యాజమాన్యంతో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి, తుమ్మల వీరారెడ్డి తదితరులు

నాగార్జునసాగర్, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి):నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో ఉన్న నాట్కో ఫార్మా కంపెనీలో పనిచేస్తున్న క్యాజువల్ కార్మికుల సమస్యను సీఐ టీయూ ఆధ్వర్యంలో సామరస్యంగా పరిష్కరించామని సీపీఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డిలు తెలిపారు. బుధవారం సాగర్‌లోని నాట్కో ఫార్మా కంపెనీలో యాజమాన్యంతో కార్మికుల సమస్యలను గురించి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాట్కో ఫార్మాలో పనిచేస్తున్న క్యాజువల్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని రెండు నెలలుగా నిరసన తెలియజేస్తున్నారన్నారు. దీంతో తాము నాట్కో ఫార్మా యాజమాన్యం లక్ష్మీనారాయణ, వీరనారాయణ, రంజిత్, నారాయణలతో చర్చలు జరిపినట్లు తెలిపారు. ఈ చర్చల ఫలితంగా కార్మికుల సమస్య పరిష్కారమైందని అన్నారు.క్యాజువల్ కార్మికులకు కూడా సెలవులు, బీమా సౌకర్యం, బోనస్, ఎడ్యుకేషన్ అలవెన్స్, ఈఎస్ఐ సౌకర్యం మెడికల్ క్లైమ్ వంటి సౌకర్యాలు కల్పించడానికి యాజమాన్యం అంగీకరించిదని తెలిపారు. అవసరమైన కార్మికులను భవిష్యత్‌లో పర్మినెంట్ చేసే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బషీర్, అనిల్, అంజి, శ్రీను, రంగా తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేయాలి

మిర్యాలగూడ టౌన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి):దళితుల ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు ఉబ్బపల్లి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం మిర్యాలగూడలోని ఆర్యవైశ్య భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై దాడి జరిగి రోజులు గడుస్తున్నా, దాడికి కారణమైన వారిపై ఇప్పటికీ కేసులు నమోదు చేయకపోవడం సరికాదన్నారు. దాడికి కారకులను శిక్షించాలని, దళితులపై దాడులు అరికట్టేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరుతూ నవంబరు 1న లక్ష మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ పిలుపు మేరకు చేపట్టిన చలో హైదరాబాద్‌కు దళితులంతా తరలిరావాలని కోరారు. సమావేశంలో జాతీయ నాయకులు దైద సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంభయ్య, మోహన్, శ్రీనివాస్, అఖిల్, ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, నాగయ్య, రవి, శంకర్, గోపి, శరత్, యశ్వంత్, నాని, సాయి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



మిర్యాలగూడలో రక్తదాన శిబిరాన్ని సందర్శించిన డీఎస్పీ రాజశేఖర్

మిర్యాలగూడ అర్బన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): రక్తదానం ప్రాణదానంతో సమానమని డీఎస్పీ రాజశేఖర్ రాజు అన్నారు. పోలీస్ అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం మిర్యాలగూడలోని ఏరియా ఆస్పత్రిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపోహాలను వీడి అపత్కాలంలో అవసరమైన రోగులకు యువత రక్తదానం చేసి రోగుల ప్రాణాలు కాపాడడంలో తమదైన పాత్ర పోషించాలన్నారు. ఆరోగ్యవంతుడైన ప్రతిఒక్కరూ రక్తదానంలో పాలుపంచుకోవాలన్నారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానశిబిరంలో పాల్గొన్న యువతను ప్రోత్సహించేలా బ్లడ్ డోనర్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్‌సమరధ్, సీఐలు నాగభూషణం, సోమనర్సయ్య, పీఎస్జీ ప్రసాద్, ఎస్ఐలు రామకృష్ణ, సైదిరెడ్డితదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లిలో..

మాడ్గులపల్లి: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణయ్య, సిబ్బంది రక్తదానం చేయడతోపాటు పలువురు యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువకులు అన్ని రంగాల్లో ముందుండాలని, పోలీసుల అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా యువకులు రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆగమాగం

(5వ పేజీ తరువాయి)

ఆరంభంలో వర్షాలు లేక పంట ఎదుగుదల లోపించగా, పెట్టుబడులు పెరిగిపోయాయి. తీరా చివరలో కురిసిన వర్షాలతో తక్కువ దిగుబడైనా వస్తుందని అనుకుంటున్న సమయంలో మొంథా తుఫాన్ పత్తి రైతులను చిత్తు చేసింది పత్తి తీత దశలో నాలుగురోజుల పాటు గాలితో కూడిన వర్షాలు కురుస్తుండడం, ముసురు పట్టడంతో పత్తి పూర్తిగా తడిచింది. సగానికిపైగా పత్తి తీతకు సైతం పనికిరాకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. ఎకరాకు 10 క్వింటాళ్లయినా దిగుబడి వస్తుందని భావించగా, వర్షంతో ఆ ఆశలు కూడా నీరుగారి, నిండా మునిగారు. ఎకరాకు కనీసం రూ.20వేల వరకు నష్టపోయినట్లేనని పత్తి రైతులు వాపోతున్నారు. నాణ్యతలేదనే సాకుతో సీసీఐ కేంద్రాల్లో పత్తి కొనుగోలు చేయకపోతే మద్దతు ధరం రూ. 8,110కు బదులు రూ.5500కు మించి విక్రయించలేని పరిస్థితి ఉంటుందని, అయినా కొనుగోలు చేసే నాథుడే ఉండడని, అప్పులపాలైనట్టేనని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం పరిహారం చెల్లించాలని, ధాన్యం కొనుగోలుచేసిన రీతిలో రాష్ట్ర ప్రభుత్వం పత్తి కొనుగోళ్లలో అండగా నిలవాలని పత్తి రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలుపరిశీలన

(ఆంధ్రజ్యోతి, -గుర్రంపోడు): గుర్రంపోడు మండలంలోని కొప్పోలు, చామలోనిబావి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. చామలోనిబావి కేంద్రంలో వరదనీరు ప్రవహిస్తుండటాన్ని పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు తగ్గే వరకు కోతలు చేపట్టవద్దని, పచ్చి ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావద్దని రైతులకు సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీఆర్డీవో శేఖర్‌రెడ్డి, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో విజయభాస్కర్, వ్యవసాయాధికారి మాధవరెడ్డి, ఏపీఎం యేశయ్య, పంచాయతీ కార్యదర్శి సతీష్, తదితరులు ఉన్నారు.

నేడు సాయిమందిరం వార్షికోత్సవం

హాలియా,అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): హాలియా మున్సిపాలిటీలోని షిర్డీ సాయిమందిరం 20వ వార్షికోత్సవాన్ని గురువారం ఘ నంగా నిర్వహిస్తున్నట్లు సాయిమందిరం అధ్యక్షుడు తేలపోలు శేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో తెల్లవారుజామున కాగడ హారతి, ఉదయం బాబాకి 108 కలశాలతో అభిషేకం, చందనోత్సవం, సంస్థాన్ హార తి, ధుని పూజ, మధ్యాహ్న హారతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.